జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 06 విశాఖపట్నం | సోమవారం 20 సెప్టెంబరు 2021 | 8 పేజీలు | వెల : 5.00

# చరిత్ర సృష్టించిన వైసిపి



## కుప్పం కోట బద్దలు

### 3 దశాబ్దాల తరువాత చంద్రబాబు కుప్పం కోటను కుప్పకూల్చిన 23 ఏళ్ల యువతి

చిత్తూరు, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి జనాదరణ ఏ మాత్రం తగ్గలేదనే విషయం మరోసారి నిరూపితమైంది. ఇదివరకు పంచాయతీలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లను క్లీన్‌స్వీప్ చేసిన విధంగానే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఫలితాల్లోనూ వైఎస్సార్సీపీ తిరుగులేని విజయాలను సొంతం చేసుకుంటోంది. అన్ని జిల్లాల్లోనూ వైసీపీ ప్రభంజనం కనిపిస్తోంది. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ల తరువాత కూడా ప్రభుత్వ వ్యతిరేక పవనాలు ఏ మాత్రం వీయట్లేదనే విషయాన్ని ఈ ఫలితాలు స్పష్టం చేస్తోన్నాయి. (మిగతా 2లో..)

## పరిషత్ పోరులో పవర్ వైఎస్సార్‌సీపీకే..
## ప్రజా తీర్పు ఏకపక్షం..
## జగన్ సర్కార్‌కు ప్రజల బ్రహ్మరథం

అమరావతి, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ పరిషత్ తీర్పు ఏకపక్షం. ఊహించినట్లే వార్ వన్‌సైడ్ అయింది. ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఇప్పటికే 3 జిల్లాల్లో క్లీన్ స్వీప్ చేసింది వైసీపీ. చిత్తూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాలో ఫ్యాన్ స్పీడ్‌కు ఎదురే లేకుండా పోయింది. మొత్తం అన్ని ZPTC స్థానాలు వైసీపీ ఖాతాలోకే వెళ్లాయి. చిత్తూరు జిల్లాలో కౌంటింగ్ పూర్తయింది. జిల్లాలో మొత్తం 65 ZPTC స్థానాలున్నాయి. ఇద్దరు అభ్యర్థులు మరణించడంతో 63 చోట్ల ఎన్నికలు జరిగాయి. ఈ 63 స్థానాల్లోనూ వైసీపే గ్రాండ్ విక్టరీ సాధించింది. ఇక MPTC ల్లోనూ ఇదే ప్రభంజనం. జిల్లాల్లో 95 శాతానికిపైగా సీట్లను గెల్చుకుంది. మొత్తం 886 స్థానాలు ఉంటే 848 చోట్ల వైసీపీ విజయదుందుభి మోగించింది.. టీటీడీ కేవలం 33 సీట్లకే పరిమతమైంది. సీపీఐ ఒకచోట, ఇండిపెండెంట్లు 19 చోట్ల విజయం సాధించారు. నెల్లూరు, కర్నూలు జిల్లాల్లో వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. నెల్లూరు జిల్లాలో మొత్తం 46 ZPTCలను వైసీపీ కైవసం చేసుకుంది. ఇక కర్నూలు జిల్లాలోని 52 ZPTCల్లోనూ విజయదుందుభి మోగించింది. MPTC స్థానాల్లోనూ ఫ్యాన్ గాలే వీచింది. నెల్లూరులో మొత్తం 554 ఎంపీటీసీ



సీట్లు ఉండగా 500 స్థానాలు వైసీపీ ఖాతాలోకే వెళ్లాయి. జిల్లాలో టీడీపీ కేవలం 31 స్థానాల్లోనే గెలిచింది.. బీజేపీ 2, జనసేన ఒక చోట గెలుపొందింది. సీపీఎం 3 స్థానాల్లో ఖాతా తెరవగా మరో 13 చోట్ల ఇతరులు విజయం సాధించారు. విశాఖలోనూ ఫలితాలు ఏకపక్షంగా వచ్చాయి. ఇక్కడ 37 ZPTCలకు ఎలక్షన్లు జరిగితే.. 34 చోట్ల వైసీపీ విజయం సాధించింది. టీడీపీ, సీపీఎం చెరో చోట గెలుపొందాయి. MPTC సీట్లలోనూ ఇదే జోష్‌ను కొనసాగించింది అధికారపార్టీ. ఫ్యాన్ స్పీడ్‌ను విపక్షాలు తట్టుకోలేక పోయాయి. 486 చోట్ల వైసీపీ గెలుపొందగా టీడీపీ కేవలం 118 సీట్లకే పరిమితమైంది..ఇక మిగతా పార్టీలు సింగిల్ డిజిట్‌ను దాటలేకపోయాయి.. (మిగతా 2లో..)



## పంజాబ్ కొత్త సీఎం పేరు వెల్లడించిన హరీష్ రావత్

చండీగఢ్, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి:పంజాబ్‌కు కాబోయే ముఖ్యమంత్రి ఎవరంటూ కొనసాగుతున్న ఉత్కంఠకు తెరదింపుతూ, తదుపరి ముఖ్యమంత్రి ఇతడేనంటూ పేరు వెల్లడించారు పంజాబ్ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ హరీష్ రావత్. పంజాబ్‌కు కాబోయే ముఖ్యమంత్రి చరణ్‌జిత్ సింగ్ చన్నీ అని ఆదివారం సాయంత్రం తన ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. ఆదివారం ఆయన పంజాబ్ అసెంబ్లీ నేతగా ఏకగ్రీవంగా (మిగతా 2లో..)

## విజయం అందించిన ప్రజలకు శిరస్సు వంచి కృతజ్ఞతలు: సజ్జల



అమరావతి, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: పరిషత్ ఎన్నికల్లో అపూర్వ విజయం అందించిన ప్రజలకు పార్టీ, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తరఫున రాష్ట్ర ప్రజలందరికీ శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. పరిషత్ ఎన్నికల విజయంపై తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన స్పందించారు.'సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఆశీస్సులు ఇచ్చారు. టీడీపీ కార్యకర్తగా పనిచేసిన నిమ్మగడ్డ, కోర్టులకు వెళ్లి ఇబ్బంది పెట్టిన చంద్రబాబుకి కూడా కృతజ్ఞతలు. ఏ రాజకీయ పార్టీ వ్యవహరించని రీతిలో టీడీపీ డాంభికాన్ని ప్రదర్శిస్తోంది. అచ్చెన్న దమ్ముంటే ఎన్నికలు పెట్టండి.. అంటున్నాడు.. 2019లో బొక్కబోర్లా పడ్డా బుద్ధి రాలేదు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఉండాలనే పరిస్థితి కూడా లేదు. జగన్‌మోహన్ రెడ్డి పదేళ్లుగా పరిశీలించి ఏ రకంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలో కొత్త ప్రయోగం చేస్తున్నారు. బడుగుల జీవితాల్లో వెలుగు నింపడానికి చేస్తున్న కృషికి ప్రజలు శభాష్ అని తీర్పు ఇచ్చారు. విశ్వసనీయత నచ్చితే ప్రజలు ఎలా అక్కున చేర్చుకుంటారో స్పష్టంగా కనిపించింది. కొన్ని పార్టీలు గుణపాఠాలు నేర్చుకోవడానికి కూడా ఈ ఫలితాలు ఉపయోగపడతాయి. నిజమైన సమానత్వం ఇవ్వగలిగితే... అన్ని రకాల పేదరికాన్ని పారద్రోలగలిగితే ఫలితాలు ఎలా ఉంటాయో కనిపించాయి' అని సజ్జల తెలిపారు.'2020లో మొదలైన ఈ ప్రక్రియ 2021 సెప్టెంబర్ 19వ తేదీన ముగియడం వారి పుణ్యమే. 2018లో జరగాల్సిన (మిగతా 2లో..)

## సినిమా పరిశ్రమ పెద్దలతో మంత్రి పేర్ని నాని సమావేశం



అమరావతి, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: నేడు ఉదయం 11 గంటలకు ఏపీ సచివాలయంలో తెలుగు సినిమా పరిశ్రమ పెద్దలతో ఏపీ ప్రభుత్వం తరపున మంత్రి పేర్ని నాని సమావేశం కానున్నారు. సమావేశంలో సినిమా నిర్మాతలు, ప్రదర్శనకారులు, పంపిణీదారులు పాల్గొననున్నారు. ఆన్‌లైన్ టికెట్ వ్యవస్థ, కోవిడ్ వల్ల సినిమా పరిశ్రమకు ఎదురైన ఇబ్బందులపై సమావేశంలో చర్చించనున్నారు. ఆన్‌లైన్ టికెట్‌పై ఇంకా పూర్తి స్థాయిలో నిర్ణయం తీసుకోలేదని మంత్రి పేర్ని నాని పేర్కొన్నారు. రేపటి సమావేశంలో ఆన్‌లైన్ సినిమా టికెట్ అంశంపై కొంత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## 'ఏపీ ఫైబర్ నెట్'పై కుట్ర చేస్తున్నారు: చినరాజప్ప



అమరావతి, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ ఫైబర్‌నెట్ అంశంలో కావాలనే బురద చల్లుతున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ఆరోపించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ కుట్రలో భాగంగానే.. గౌరీశంకర్‌ను ఎండీగా నియమిస్తూ సంబంధిత నోట్ ఫైల్‌పై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి.. స్వయంగా సంతకం చేశారని పేర్కొన్నారు. అర్హత లేని వ్యక్తిని నియమించారంటూ ఆరోపణలు రావడంతో దిక్కుతోచక తొలగించారని తెలిపారు. అనంతరం గౌరీశంకర్ నకిలీ ధ్రువపత్రాలపై ఎందుకు విచారణ చేయలేదని, ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ప్రశ్నించారు. మీకు కావాల్సిన వ్యక్తి కాబట్టే వదిలేశారా.. అంటూ దుయ్యబట్టారు. ఈ వ్యవహారంలో గౌరీశంకర్ నకిలీ సర్టిఫికెట్లపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. 24వేల కిలోమీటర్ల ఫైబర్ ఆప్టిక్ లైన్ వేయాలంటే రూ.4 వేల కోట్ల మేర ఖర్చు అవుతుందని.. దీన్ని టీడీపీ ప్రభుత్వం రూ.330 కోట్లకు పూర్తి చేయగలిగిందని చెప్పారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూ.149కే అంతర్జాలం, ఫోన్, టీవీ వంటి సౌకర్యాలను అందించిందని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టును ప్రధాని మోదీ కూడా అభినందించారని తెలిపారు. అలాంటి అద్భుతమైన ప్రాజెక్టును కుట్రపన్ని నాశనం చేశారని విమర్శించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని.. ఏ స్థాయికైనా తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కుట్రలోని భాగస్వాములందరినీ బయటకు తెచ్చి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎంపీపీ, జెడ్పీ చైర్మన్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల




అమరావతి, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జెడ్పీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలకు ఎన్నికల సంఘం ప్రకటన విడుదల చేసింది. ఈ నెల 24వ తేదీన ఎంపీపీ, వైస్ ఎంపీపీల ఎన్నికలు నిర్వహించనుండగా అదే రోజు కో-ఆప్షన్ సభ్యుడి ఎన్నిక చేపట్టనున్నారు. మరుసటి రోజు 25వ తేదీన జెడ్పీ చైర్మన్, రెండు జెడ్పీ వైస్ చైర్మన్లకి ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే రోజు జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక జరగనుంది.

మండల పరిషత్ అధ్యక్ష ఎన్నికలు ఇలా..

20వ తేదీలోపు ఎంపీటీసీ సభ్యులందరికీ ప్రత్యేక సమావేశంపై నోటీసులు.

24న ఉదయం 10 లోపు మండల పరిషత్‌లో కో ఆప్షన్ సభ్యుడి ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ.

మధ్యాహ్నం ఒంటి గంటలోపు పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ, ఎన్నిక.

మధ్యాహ్నం 1 గంట: కో ఆప్షన్ సభ్యుడి ప్రమాణ స్వీకారం

3 గంటలకు: ప్రత్యేక సమావేశంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎంపిక

జెడ్పీ చైర్మన్ ఎన్నిక

జెడ్పీటీసీలకు 21వ తేదీలోపు ప్రత్యేక సమావేశంపై నోటీసులు

25వ తేదీన ఉదయం పది గంటలలోపు ఇద్దరు కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ

ఉదయం పది నుంచి ఒంటి గంట లోపు స్క్రూటినీ, నామినేషన్ల పరిశీలన, ఉపసంహారణ, ఎన్నిక

మధ్యాహ్నం ఒంటి గంట: కోఆప్షన్ సభ్యుల ప్రమాణస్వీకారం

3 గంటలకు: జెడ్పీ చైర్ పర్సన్, రెండు వైఎస్ చైర్మన్లకు ఎన్నిక

ఎంపీపీ ఎన్నికలకు ప్రిసైడింగ్ అధికారిగా కలెక్టర్ నామినేట్ చేసిన గెజిటెడ్ అధికారి వ్యవహరించనున్నారు.

జెడ్పీ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నికకు ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించనున్న కలెక్టర్లు

ఎంపీపీ, జెడ్పీ చైర్మన్ల ఎన్నికలు అనివార్య కారణాల నిర్వహించలేకపోతే మరుసటి రోజు మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించాలి.

ఎంపీపీ, జెడ్పీ చైర్మన్ల ఎన్నికల సమావేశానికి ఎమ్మెల్యేలు ప్రత్యేక ఆహ్వానితులుగా అనుమతి. ఎమ్మెల్యేలకు ఓటు హక్కు ఉండదు.



# చీరాల నియోజకవర్గంలో నూతన జడ్పిటిసిలే కీలకంగా మారేఅవకాశాలు

**ఆ మంచి వర్గంలో.. పెరిగిన జోష్..! మళ్లీ ఆ మంచి రోజులు, రానున్నాయన్న ఉత్సాహం**
**ఇరువురు జడ్పిటిసి అభ్యర్థినులను పోటీ చేయించింది ఆమంచి యే**
**కొండంత అండగా.. ఆమంచి ఉండగా...పోటీ చేసిన జడ్పిటిసి అభ్యర్థినులు**
**పోటీ చేసిన చీరాల, వేటపాలెం మండలాల జెడ్పిటిసి అభ్యర్థినుల అఖండ విజయం**





చీరాల(ఒంగోలు) సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: : వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే సారథ్యంలో, ఆయన దగ్గరుండి నామినేషన్లు వేయించిన, చీరాల వేటపాలెం మండల జడ్పిటిసి అభ్యర్థినులు,అఖండ విజయం సాధించటంతో, చీరాల నియోజకవర్గంలో స్తబ్దుగా ఉన్న, వైఎస్ఆర్సిపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి, మాజీఎమ్మెల్యే ఆమంచికృష్ణమోహన్ హవా, మళ్లీ కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచికృష్ణమోహన్ ఆధ్వర్యంలో, చీరాల మండల జెడ్పిటిసి వైసీపీ అభ్యర్థినిగా ఆకురాతి పద్మిని, వేటపాలెంమండలం జెడ్పీటీసీ వైసీపీఅభ్యర్థినిగా బండ్ల.తిరుమలా దేవి లు పోటీచేశారు. వేటపాలెం మండల జెడ్పిటిసి అభ్యర్థినిగా, వైసీపీ తరఫున పోటీచేసిన బండ్ల తిరుమలాదేవి, రెండుసార్లు వరుసగా మండలపరిషత్ అధ్యక్షురాలిగా పనిచేసి, ప్రజల మన్ననలను పొందిన సుదీర్ఘ రాజకీయఅనుభవం ఉంది. చేనేత వర్గాల్లో మంచిపట్టున్న నాయకురాలిగా, అందరికీ ఆత్మీయురాలుగా మంచిపేరు, రాజకీయ అనుభవం ఉన్న పద్మిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున చీరాల మండలం జెడ్పిటిసిఅభ్యర్థినిగా పోటీ చేశారు. వీరిరువురు కూడా సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగినవారు, అంతేకాక ప్రజలతో మమేకమై సత్సంబంధాలు, ఆత్మీయులుగా మంచి పేరు కలిగి ఉండటం, వీరు అఖండ విజయం సాధించటంతో, వైకాపాశ్రేణులు ద్విగుణీకృతమైనఉత్సాహంతో ఉన్నారు.

-- అసలు జరిగింది ఏమిటి..?

వైఎన్ఆర్ కాంగ్రెన్ పార్టీని బలోపేతం చేసే క్రమంలో, ఇంచుమించు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నాయకులందరూ కూడా, ఆమంచి సమక్షంలో వైసీపీ కండువా కప్పుకొన్నారు.అనుకోని పరిణామాల నేపథ్యంలో, గత్యంతరం లేక తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న కరణం బలరామకృష్ణమూర్తి, తమ అనుచరులతో హుటాహుటిన వైసిపికి మద్దతు పలికి, ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో తన కుమారుడికి, తన వర్గ నాయకులు, అనుచరులకు, వైసీపీ కండువా కప్పించారు. జడ్పిటిసి అభ్యర్థుల నామినేషన్లు పూర్తయ్యే సమయానికి, కరణం బలరాం తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యేగానే ఉండటంతో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థులను, ఆమంచికృష్ణమోహన్ యే ఎంపికచేసి వారిచే నామినేషన్లు వేయించడం జరిగింది. చీరాల నియోజకవర్గంలో వైసీపీ తప్ప, మరే పార్టీ లేదన్న స్థాయిలోకి వెళ్లే క్రమంలో, కొందరి జిల్లా కీలక నేతల సహకారంతో, టిడిపి ఎమ్మెల్యే వైసిపికి మద్దతు పలకటం, నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు కాలానుగుణంగా మారడం జరిగింది. నేటికీ బలరాం వైసీపీ కండువా కప్పుకోకపోవడం గమనార్హం.

– కీలకం కానున్న జడ్పీటీసీలు, ఆమంచి తరుపు వారే

ఏఎంసీ చైర్మన్, కొందరు డైరెక్టర్లు, పార్టీలో కీలకపదవులు ఉన్న కొందరునాయకులు ఆమంచి వెంటే ఉన్నా, జడ్పీటీసీలు కీలకంకానున్నారు. వైసిపి కి మద్దతు పలికినా కూడా, ఇటు ఎమ్మెల్యే కరణం బలరాం వర్గం, అటు మాజీ ఎమ్మెల్యే ఆమంచి వర్గం మధ్య, సయోధ్య కుదరలేదు. కుదిర్చేంచేందుకు అధిష్టానంసైతం ప్రయత్నించకపోవడంతో ఏదిజరిగినా, రాజకీయఆధిపత్యం నేపథ్యంలో జరుగుతుందన్న ఆరోపణలు వైఎస్ ఆర్కాంగ్రెస్ పార్టీ వర్గాలుగా విడిపోయేందుకు దోహదపడ్డాయి. అప్పటినుండి చిచ్చు రగులుతోనే ఉంది. ద్వితీయశ్రేణి వైసిపి నాయకులు, కార్యకర్తలలో అసహనం చోటు చేసుకోవడా నికి కారణాలుగా మారాయి. పార్టీ ఆవిర్భవించిన నాటినుండి ఉన్నవారు సైతం, పార్టీ కార్యక్రమాలకు దూరంగా, మౌనంగా, ఉండటం పార్టీ అధిష్టానం గమనించాల్సిన అంశం. ఈ నేపథ్యంలో ఆమంచి.కృష్ణమోహన్ మద్దతు పలికి, నిలబెట్టిన జడ్పిటిసి అభ్యర్థినుల అఖండ విజయం సాధించటం, మళ్లీ మాజీ ఎమ్మెల్యే ఆమంచి హవా నడిచే అవకాశాలకు బాటలు వేస్తున్నాయి.

– అధికారులు ఏం చేస్తారో వేచి చూడాల్సిందే..?!

చీరాల వేటపాలెం మండలాలలో ఎంపీటీసీల ఎన్నికలు జరగక పోవటంతో,ఎంపీపీలు ఎవరు ఎన్నిక కాలేదు.దీంతో ఇప్పుడు గెలవనున్న జెడ్పిటిసి అభ్యర్థులు, మండలస్థాయిలో అధికారం చలాయించే అవకాశాలు ఉన్నాయి. ఎంపీపీ కీలకమే అయినా ఎంపీపీ లేకపోవటంతో జెడ్.పి.టి.సి అధికారం కీలకం కానుంది. ఇప్పటివరకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఎమ్మెల్యే కరణం బలరాం, కనుసన్నల్లోనే అధికారులు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. కానీ ఇప్పుడు ఆమంచి మద్దతు పలికిన జడ్పిటిసి అభ్యర్థినులు, అఖండ విజయం సాధించటంతో, అధికారులు ఏం చేస్తారో వేచి చూడాల్సిందే..?!

– ఆమంచి హవా కొనసాగించేనా? స్థబ్దుగా ఉండేనా?

నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారిన ప్రస్తుతఅంశం ఇదే..ఏ ప్రధానకూడళ్లలో చూసినా ఇదే అంశంపై చర్చించుకోవడం గమనార్హం. చీరాల వేటపాలెం మండల జడ్పిటిసి లు తమ అధికారాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోగలిగితే మండల స్థాయి అధికారులు సైతం వారి ఆదేశాలను పాటించాల్సి వస్తుంది. ఎంపీటీసీల ఎన్నిక, చీరాల, వేటపాలెం మండలాలలో జరగకపోవడం, ఎంపీపీలు లేకపోవటం, నూతన జడ్పిటిసిలే, కీలకంగా మారే అవకాశాలు ఉన్నాయి. చీరాల మండలంలోనూ, ఇటు వేటపాలెం మండలంలోను, పరిపాలన అధికారాలు పర్యవేక్షించే స్థాయికి వెళ్లనున్నారు. చీరాల నియోజకవర్గ పరిధిలో చీరాల మున్సిపాలిటీ, చీరాల మండలం, వేటపాలెం మండలం, మూడు కీలకం కాగా, చీరాల మున్సిపాలిటీలో ఎమ్మెల్యే బలరాం హవా కొనసాగుతుండగా, చీరాల మండలం, వేటపాలెం మండలాలలో, మాజీ ఎమ్మెల్యే ఆమంచి హవా కొనసాగిస్తారా.?,అని రాజకీయ విశ్లేషకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏమైతేనేమి చీరాల రాజకీయం మళ్లీ రంజుగా మారింది.కాలం ఎప్పుడు ఎవరికి అనుకూలంగా మారుతుందో ఎవరు చెప్పలేరు. చూద్దాం.. కాలం రాజకీయపరిణామాలను ఏ విధంగా మారుస్తుందో వేచి చూడాల్సిందే. కానీ ఇన్నాళ్లు స్థబ్దుగా ఉన్న, మాజీఎమ్మెల్యే ఆమంచి వర్గీయులలో విజయోత్సాహం రెట్టింపైంది.

## విజయం అందించిన ప్రజలకు శిరస్సు వంచి కృతజ్ఞతలు: సజ్జల

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలు ఇవి జనం ఛీ కొడతారని చంద్రబాబు ఎన్నికలు పెట్టలేదు. 2014లో వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికలకు మేము చంద్రబాబులా భయపడలేదు. ఎన్నికల ప్రక్రియ మొదలై ప్రజల్లో స్పందన చూసి వాళ్లకి దిక్కు తెలియలేదు. అభ్యర్థుల భవిష్యత్తును వీరి దుర్మార్గపు కుట్రల వల్ల ఇబ్బంది పెట్టారు. మీరు పదిసార్లు వాయిదా వేసినా మళ్లీ మేమే వస్తామని ఆనాడే చెప్పాం. ఏ రకంగా ప్రజలకు దగ్గర కావాలో తెలుసుకోకుండా కుట్రలపై కుట్రలు చేశారు' అని సజ్జల మండిపడ్డారు.

## చరిత్ర సృష్టించిన వైసిపి

(మొదటి పేజీ తరువాయి)

ఇక కర్నూలు జిల్లాలో మొత్తం 807 MPTCలు ఉన్నాయి. ఇందులో 672 చోట్ల వైసీపీ అభ్యర్థులు గెలిచారు. టీడీపీ 105, బీజేపీ ఐదు చోట్ల విజయం సాధించాయి. సీపీఐ 3 చోట్ల గెలిస్తే మరో 10 చోట్ల ఇతరులు గెలుపొందారు, ప్రకాశంలోనూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. జిల్లాలోని 56 జెడ్పీటీసీ స్థానాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింది. వైఎస్సార్ కడప జిల్లాలో వైసీపీ.. మరోసారి తనకు తిరుగులేదనిపించుకుంది. మొత్తం 50 జెడ్పీటీసీ స్థానాలకు గానూ 46 స్థానాలను వైసీపీ సొంతం చేసుకుంది. విజయనగరం జిల్లాలోనూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. జిల్లాలో మొత్తం ఉన్న 34 జెడ్పీటీసీ స్థానాల్లో ఆ పార్టీ విజయం సాధించింది. కోనసీమలోనూ వైఎస్సార్సీపీ జెండా రెపరెపలాడుతోంది. వెలువడుతున్న ఎన్నికల ఫలితాలన్నీ వైఎస్సార్సీపీ ఖాతాలోనే పడుతున్నాయి. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో అత్యధిక జెడ్పీటీసీ స్థానాలను సొంతం చేసుకుంటోంది.

# కుప్పం కోట బద్దలు

(మొదటి పేజీ తరువాయి)

కుప్పం కోట కుప్ప

కుప్పం.. చిత్తూరు జిల్లా చివరన ఉండే ఓ నియోజకవర్గం. మూడు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉండే ఈ అసెంబ్లీ నియోజకవర్గం.. ఇప్పుడు మరోసారి వార్తల్లోకి ఎక్కింది. లోక్‌సభ మొదలుకుని పంచాయతీ వరకు ఏ ఎన్నిక జరిగినా అందరి కళ్లూ– ఈ నియోజకవర్గం మీదే ఉంటాయి. దీనికి కారణం– తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ స్థానానికి ప్రాతినిధ్యాన్ని వహిస్తుండటమే. 1989 తరువాత ఈ నియోజకవర్గం నుంచి చంద్రబాబుకు తప్ప మరొకరికి స్థానమే లేదిక్కడ.

తొలిసారిగా బలహీనం..

2019 అసెంబ్లీ ఎన్నికల తరువాత.. చంద్రబాబు కుప్పం కోటకు బీటలు వారడం ఆరంభమైనట్టే కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో తొలి రెండు రౌండ్లల్లో చంద్రబాబు వెనుకంజలో ఉండటం అప్పట్లో సంచలనంగా మారింది. వైఎస్సార్సీపీ తరఫున పోటీ చేసిన రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చంద్రమౌళి తొలి రెండు రౌండ్లలో భారీ ఆధిక్యాన్ని కనపరిచారు. దీనితో హెూరాహెూరీ పోరు తప్పదనే అభిప్రాయం విశ్లేషకుల్లో కనిపించింది. ఆ తరువాత చంద్రబాబు ఆధిక్యతలోకి దూసుకెళ్లారు. 30 వేలకు పైగా ఓట్ల తేడాతో విజయం సాధించారు.

# వైసీపీలో ఉప్పు అందిస్తున్నదెవరు...?

విశాఖపట్టణం, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో సీబీఐ ఉంది. రాష్ట్రాలలో పోలీస్ యంత్రాంగం ఉంది. అంతే కాకుండా సీఐడీ విభాగం కూడా ఉంది. ఇలా అనేక దర్యాప్తు ఏజెన్సీలు ఉండగా బాధిత జనం వేటికీ తమ గోడు చెప్పుకోకుండా నేరుగా ఒక ఎంపీకి ఫిర్యాదులు చేస్తున్నారు అంటే అది ఆశ్చర్యమే. దానికి మించి ఆయన ఒక్కరే పవర్ ఫుల్ అని భావిస్తున్నారా అన్న డౌట్లూ వస్తాయి. ఆయన ఎవరో కాదు వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామ కృష్ణరాజు. ఆయన తాజాగా మాట్లాడుతూ విశాఖకు సంబంధించిన అన్ని విషయాలూ తనకు తెలుసు అన్నారు. అంతవరకూ బాగానే ఉంది. అక్కడ జరుగుతున్న భూ కబ్జాలు, అవినీతి, అక్రమాల మీద కూడా తనకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. ఇక్కడే ఎవరైనా విస్తుపోవాల్సిన విషయం ఉంది.రఘురామ కృష్ణరాజు అంటే జగన్ కి పక్కా యాంటీ అని అందరికీ తెలుసు. ఇక ఆయన తెల్లారిలేస్తే ఢిల్లీ నుంచి మీడియా మీటింగులు పెట్టి మరీ వైసీపీ సర్కార్ ని, జగన్ ని బాగా విమర్శిస్తారని కూడా తెలుసు. అందుకేనా ఆయన ద్వారా ఇలాంటి ఆరోపణలు చేయించాలని ఫిర్యాదులు చేస్తున్నారు అన్నదే ఇక్కడ ప్రశ్న. మరి తమ చేతికి మట్టి అంటకుండా వైసీపీ నుంచే నెగ్గిన ఎంపీ రఘురామ కృష్ణరాజు ద్వారా ఆరోపణలు చేయిస్తే బలం చేకూరుతుందని ఏ రాజకీయం చెప్పిందో కానీ ఆ రాజకీయ నేతలే రఘురామకు ఫిర్యాదులు చేస్తున్నారు అనుకోవాలి. లేకపోతే ఎక్కడో ఢిల్లీలో ఉన్న రఘురామ కృష్ణరాజుకు విశాఖ గల్లీ విషయాలు ఎలా తెలుస్తాయి అన్నదే కదా చర్చ.ఇక్కడ మరో విషయం కూడా వుంది. రఘురామ కృష్ణరాజుకు అందరూ మిత్రులే అన్నట్లుగా పరిస్థితి ఉంది. వైసీపీలో కూడా విజయసాయిరెడ్డి అంటే పడని వారు కూడా ఆయనకు ఫిర్యాదు చేసినా చేస్తారు అంటున్నారు. ఇక తెలుగుదేశం అయితే సరేసరి. రఘురాముణ్ణి భుజానా మోస్తోందని ప్రచారం ఉంది. ఇతర ప్రతిపక్షాలు కూడా రఘురామ కృష్ణరాజుని విషయంలో సాఫ్ట్ గానే ఉంటున్నాయి. కాబట్టి తాము గల్లీలో ఎంత అరచి గీ పెట్టినా ఫోకస్ కానీ ఇష్యూస్ ఏమైనా ఉంటే వాటిని రఘురామ కృష్ణరాజు నోటి ద్వారా ఒకటికి పదిసార్లు చెప్పిస్తున్నారు అంటున్నారు. దాంతోనే తనకు విశాఖ మీద ప్రతీ రోజూ పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయని రఘురామ కృష్ణరాజు చెప్పగలుగుతున్నారు.రఘురామ కృష్ణరాజు ప్రతీ రోజూ ప్రెస్ మీట్ పెట్టి జగన్ సర్కార్ మీద బండలు వేస్తూంటారు. ఆయనకు ఎక్కడ నుంచి సమాచారం వస్తోంది అన్నది కూడా ఆలోచించాల్సిందే. అయితే ఏపీలో వైసీపీని గట్టిగా ఢీ కొడుతున్న విపక్షాలే ఉప్పు అందిస్తున్నాయని చెబుతున్నారు. ఇక విజయసాయిరెడ్డి విశాఖలో వేలాది ఎకరాలను చెరపట్టారని రఘురామ కృష్ణరాజు ఆరోపిస్తున్నారు అంటే అందులో నింద ఎంత ఉందో నిజం ఎంత ఉందో ప్రభుత్వం కూడా చెక్ చేసుకోవాలి. అలాగే దాని మీద బాధ్యత కలిగిన వైసీపీ నేతలు ఖండించాలి కూడా. లేకపోతే అదే నిజం అని జనం అనుకునే ప్రమాదం కూడా ఉంది. మొత్తానికి ఢిల్లీలో ఉన్న రఘురామ కృష్ణరాజు సీబీఐ ని కూడా మించేసే లెవెల్ లో తయారయ్యారా, తయారు చేశారా అన్నది ప్రజల మాట.

# జోగి హడావిడితో టీడీపీకి సింపతి



విజయవాడ, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: రాజకీయాల్లో సానుభూతి బాగా పనిచేస్తుంది. ప్రధానంగా తెలుగు ప్రాంతాల్లో అయ్యో అని ఓటేసేవారే ఎక్కువగా ఉంటారు. ఇప్పుడు 70ఏళ్ల వయసు దాటిన చంద్రబాబుకు సానుభూతిని వైసీపీ నేతలే తెప్పించి ఆయనను బలోపేతం చేస్తున్నారు. వైసీపీ ఎమ్మెల్యే జోగి రమేష్ చేసిన నిర్వాకానికి చంద్రబాబు కు బోలెడంత సింపతీ వచ్చింది. చంద్రబాబు నివాసం ముట్టడికి జోగిరమేష్ పిలుపు ఇవ్వాల్సిన అవసరం ఏమొచ్చింది?అయ్యన్న పాత్రుడు జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. చెత్త పాలన అన్నారు. అనరాని మాటలు అన్నారు. కానీ అయ్యన్న పాత్రుడు అన్న కామెంట్స్ కు లభించని మైలేజీ జోగి రమేష్ దూకుడుతో చేసిన వ్యవహారంలో లభించినట్లయింది. చంద్రబాబు జనంలోకి రావడం మానుకున్నారు. ఆయన కుమారుడు లోకేష్ ను పంపుతున్నారు. ఆయన ఉండవల్లి లోకి కరకట్ట మీద ఉన్న నివాసానికే పరిమితమయ్యారు. జూమ్ మీటింగ్ లు, టెలికాన్ఫరెన్స్ లతోనే సరిపెడుతున్నారు.పార్టీలో విభేదాలను పరిష్కరించడానికే చంద్రబాబుకు సమయం సరిపోతుంది. అలాంటి చంద్రబాబు జనంలోకి రాకుండానే మేలు చేకూర్చారు జోగి రమేష్. అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలన్నారు. చంద్రబాబు ఇంటి వద్ద నిరసన తెలియజేయడానికే జోగి రమేష్ వెళ్లారు. కానీ అక్కడ టీడీపీ శ్రేణులు ఉండటంతో బాహాబాహీ తలపడ్డారు. రాళ్లు రువ్వుకున్నారు. ఈ దాడిలో జోగి రమేష్ కారు అద్దం ధ్వంసమయినా హైలెట్ అయింది టీడీపీ నేతలే.చంద్రబాబును చంపేసేందుకే జోగి రమేష్ వచ్చారని టీడీపీ? నేతలు ఆరోపిస్తున్నారు. నిజానికి ఉండవల్లి కరకట్ట నివాసానికి చేరుకోవాలంటే రోడ్డు మీద కిలోమీటరుపైగానే నడచి చంద్రబాబు ఇంటికి వెళ్లాల్సి ఉంటుంది. చంద్రబాబుకు జడ్ ప్లస్ కేటగిరి భద్రత ఉండటంతో కిలోమీటరు ముందే ఎవరినైనా ఆపేస్తారు. చంద్రబాబు నివాసానికి దూరంగా జరిగిన వ్యవహారాన్ని టీడీపీ తెలివిగా తమకు అనుకూలంగా మలుచుకోగలిగింది. జోగి రమేష్ తన మంత్రి పదవి కోసమే బాబు నివాసం ముట్టడికి వెళ్లారంటున్నారు. దీంతో అది కూడా నెరవేరే అవకాశం కన్పించడం లేదు.

## పంజాబ్ కొత్త సీఎం పేరు వెల్లడించిన హరీష్ రావత్

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికయ్యారని తెలిపారు. వాస్తవానికి పంజాబ్‌కు కాబోయే ముఖ్యమంత్రులు వీరేనంటూ సుక్జిందర్ సింగ్ రంధావా సహా మరికొన్ని పేర్లు వినిపించాయి. అయితే వీరందరినీ కాదని చరణ్‌జిత్ సింగ్ చన్నీ పేరును కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేసింది. హిందూ నేతను ఎంపిక చేయాల్సి వస్తే రాజ్యసభ సభ్యురాలు అంబికా సోని పేరు ప్రతిపాదించే అవకాశాలున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలో సిక్కు నేతకే సీఎం పగ్గాలు ఇవ్వాలని అంబికా సోని అధిష్టానానికి చెప్పినట్టు తెలుస్తోంది. నవజ్యోత్ సింగ్ సిద్ధూ పేరు అంతగా ప్రచారంలోకి రాకపోయినా, ఆయనను కానీ, ఆయన అనుయాయులను కానీ సీఎంగా ప్రకటిస్తే అసెంబ్లీలో బలపరీక్షకు కెప్టెన్ అమరీందర్ డిమాండ్ చేసే అవకాశాలను కూడా అధిష్ఠానం పరిశీలనలోకి తీసుకున్నట్టు చెబుతున్నారు. ఈ క్రమంలోనే చరణ్‌జిత్ సింగ్ చన్నీ వైపుకు అధిష్టానం మొగ్గు చూపినట్లు సమాచారం.

# రాయపాటికి ఈ సారి రెండు...

గుంటూరు, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పై వత్తిడి పెరుగుతోంది. వచ్చే ఎన్నికలలో గెలుపోటములు ఎలా ఉన్నా సీనియర్ నేతలు మాత్రం చంద్రబాబును ఇబ్బంది పెట్టే పరిస్థితులే కన్పిస్తున్నాయి. అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత తమను వచ్చే ఎన్నికలలో గట్టెక్కిస్తుందని చంద్రబాబు గట్టిగా విశ్వసిస్తున్నారు. అందుకే నేతలను యాక్టివ్ చేయడంతో పాటు, పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే సీనియర్ నేతలు మాత్రం షరతులు విధిస్తుండటం చంద్రబాబును ఇరకాటంలో పడేయడం ఖాయమని చెప్పక తప్పదు.సీనియర్ నేత రాయపాటి సాంబశివరావుది నిలకడలేని మనస్తత్వం. ఆయన ఎప్పుడు ఎలా మాట్లాడతారో ఆయనకే తెలియదు. ఒకసారి పార్టీని పొగుడుతారు. మరొకసారి తెగ విమర్శలూ చేస్తారు. సీనియర్ నేత అయిన ఆయన మాటలకు విలువ ఉండటంతో పార్టీ కూడా కొంత ఆయన పట్ల జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. తాజాగా రాయపాటి సాంబశివరావు చంద్రబాబును కలిశారు. చంద్రబాబు అపాయింట్ మెంట్ ఇప్పుడు ఈజీ కావడంతో ఎవరికైనా సులువుగానే దొరుకుతుంది. దీంతో రాయపాటి చంద్రబాబును కలిసి తన మనసులో మాటలను చెప్పుకోగలిగారుఅయితే రాయపాటి సాంబశివరావు వచ్చే ఎన్నికల్లో తమ కుటుంబానికి రెండు టిక్కెట్లు కావాలని కోరారు. తన కుమారుడికి సత్తెనపల్లి టిక్కెట్ తో పాటు కుమార్తెకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లేదా నరసరావుపేట పార్లమెంటు టిక్కెట్ ఇవ్వాలని కోరారు. చంద్రబాబు సమాధానం ఏం చెప్పారో తెలియదు కాని, రాయపాటి కోరిక తీర్చుకుంటే రచ్చ రచ్చ అవ్వడం ఖాయమన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా.అసలే కమ్మ సామాజికవర్గం ముద్ర పడిన టీడీపీకి రాయపాటి సాంబశివరావు లాంటి నేతల డిమాండ్ల కారణంగా మరింత ఇబ్బందులు తలెత్తుతాయి. రెండు టిక్కెట్లలో ఏ ఒక్కటి ఇవ్వకపోయినా రాయపాటి సాంబశివరావు పార్టీ మీద, లేకుంటే చంద్రబాబు పైన కూడా శివాలెత్తే అవకాశాలున్నాయన్నది వాస్తవం. రెండు టిక్కెట్లు ఇచ్చే అవకాశాలు చాలా తక్కువ. ఇలా ఎన్నికలు దగ్గరపడే కొద్దీ సీనియర్ నేతల డిమాండ్లు చంద్రబాబు ను రాజకీయంగా ఇబ్బంది పెట్టనున్నాయి





# బండారు గురవయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు

నరసరావుపేట, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: రొంపిచర్ల మండల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రొంపిచర్లలో ఆదివారం శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన వారికి వైసిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో కొద్ది నెలల క్రితం కరోనాతో మృతి చెందిన వైసిపి బిసి నాయకులు బండారు గురవయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు గురవయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బండారు గురవయ్య సంస్మరణ సభలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వైసిపిలో బిసి నాయకులు బండారు గురవయ్య మృతి చెందడం దురదృష్టకరమని అన్నారు. గ్రామంలో బిసిలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారని కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలోని ప్రజారంజక పాలన చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష టిడిపి నాయకులు ఓర్వలేక బహిరంగ సభలలో ముఖ్యమంత్రి జగన్ ను అసభ్యకరంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. జగన్ తలుసుకుంటే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తాడేపల్లిలో గల కరకట్ట మీద ఉండేవారు కాదని అన్నారు. ఇది తెలుసుకుని టిడిపి నాయకులు మలుచుకోవాలని సూచించారు. ఈ గ్రామంలో అర్హులైన వారికి ఇళ్ళస్థలాలు పంపిణీ చేయటం జరుగుతుందని అన్నారు. గ్రామంలో త్వరలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు అయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ గ్రామంతో పాటు మండలం అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ వైసిపి కి చెందిన బిసి నాయకులు బండారు గురవయ్య పేద కుటుంబములో పుట్టి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని కన్‌స్ట్రక్షన్ రంగంలో కాంట్రాక్టర్ గా ఎదిగారని అన్నారు. మండలంలో గ్రామంలో వైసిపి సి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన అనారోగ్యంతో మృతి చెందటం వైసిపి కి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆశయసాధనకు వైసిపి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో వైసిపి ఎలా ప్రభంజనం సృష్టించిదో అదే విధంగా ఎంపిటిసి జడ్ పిటిసి ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసిందని అన్నారు. ఇదే జగన్ పరిపాలనకు నిదర్శనమని అన్నారు. టీడీపీ నాయకులు తమ స్థాయిని మరిచి ముఖ్య మంత్రి జగన్ ను అసభ్యకరంగా మాట్లాడటం వారి చేతకానితనానికి నిదర్శనమని పేర్కొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు పథకంతో రాష్ట్రంలోని అవ్వతాతలకు మెరుగైన కంటి చూపు

### ఉచిత కంటి పరీక్ష శిబిరం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో ఏ ఒక్కరూ చికిత్సలేని కారణంగా కంటిచూపునకు ఎవరూ దూరం కాకూడదు అన్న సత్సంకల్పంతో ప్రారంభమైన వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమం విజయవంతంగా ముందుకెళ్తోంది అని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మల్లాది విష్ణు అన్నారు. న్యూ రాజరాజేశ్వర పేట లోని కేర్ అండ్ షేర్ ప్రభుత్వ పాఠశాలలో సంధ్య కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని డివిజన్ కార్పొరేటర్ ఇసరపు దేవి తో కలిసి శాసనసభ్యులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మొదలు పెట్టినటువంటి డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా ప్రజలు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండానే పూర్తి ఉచితంగా కంటి పరీక్షలతో పాటు అవసరమైన చికిత్సలు, కళ్ల జోళ్లను అందిస్తున్నామన్నారు. ఈ మహాయజ్ఞంలో భాగంగా ఇప్పటివరకు 93వేల మందికి పైగా అవ్వతాతలకు కంటి శుక్లాల సర్జరీలు చేయడం జరిగిందన్నారు. మరోవైపు సంధ్య కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాన్ని ఏర్పాటు చేసి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం అభినందనీయమని మల్లాది విష్ణు అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమం చేయడం ద్వారా పేద కుటుంబాలకు తోడ్పాటును అందించినవారవుతారని తెలియజేశారు. కార్యక్రమంలో ఇసరపు రాజారమేష్,ఆదినారాయణ,చిన్నారెడ్డి,శ్రీనివాసరెడ్డి,ప్రేమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెడన నియోజకవర్గంలో వైసీపీ దే హవా



బంటుమిల్లి( పెడన) సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: పెడన బొడ్డు నాగయ్య కళాశాలలో ఆదివారం ఓట్ల లెక్కింపు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్కంఠభరితంగా సాగింది సుమారుగా ఐదు నెలల పాటు బ్యాలెట్ బాక్సులను భద్రపరచి అధికారులు హైకోర్టు ఓట్ల లెక్కింపునకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఈరోజు అభ్యర్థుల యొక్క జాతకాలను వెల్లడించారు పెడన నియోజవర్గం నాలుగు మండలాల్లో రెండు మినహాయించి మొత్తం జడ్పిటిసి ఎంపీటీసీ స్థానాలు వై ఎస్ ఆర్ సి పి కైవసం చేసుకుంది వివరాల్లోకి వెళితే పెడన మండలం మొత్తం ఎంపీటీసీ స్థానాలు 10 ఏకగ్రీవం1 ఎన్నికలు జరిగిన మొత్తం స్థానాలు వై ఎస్ ఆర్ సి పి కైవసం చేసుకుంది అలాగే గూడూరు మండలం మొత్తం ఎంపిటిసి స్థానాలు 14 వైఎస్ఆర్సిపి 12 ఏక గ్రీవం ఒకటే టిడిపి 1 బంటుమిల్లి మొత్తం స్థానాలు 13 వైయస్ఆర్సీపీ మొత్తం కైవసం చేసుకుంది కృత్తివెన్ను మండలం ఎంపీటీసీ స్థానాలు 15 వైసిపి 12 ఏకగ్రీవం ఒకటే టిడిపి ఒకటే నియోజకవర్గంలో కృత్తివెన్ను గూడూరు మండలంలో తెలుగుదేశం పార్టీ 2 ఎంపీటీసీ అభ్యర్థులు విజయం సాధించి పరువు వును దక్కించుకున్నారు స్థానిక శాసనసభ్యులు జోగి రమేష్ గెలిచిన జెడ్పిటిసి ఎంపీటీసీ అభ్యర్థులను వై ఎస్ ఆర్ సి పి పార్టీ కార్యాలయంలో ఒక్కొక్కరిని ఘనంగా సన్మానించారు యువ ముఖ్యమంత్రి పరిపాలనకు ప్రజల మద్దతు బాగా ఉందని ఈ ఫలితాలతో రుజువైంది నీ ఎమ్మెల్యే అన్నారు చెప్పాడంటే చేస్తాడు అంతే మన ముఖ్యమంత్రి చేతల మనిషిని మాటల మనిషి కాదని ఆయన అన్నారు జగన్మోహన్రెడ్డి ఆశీస్సులతో పెడన నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని గెలిచిన జడ్పిటిసి ఎంపిటిసి ఇల్లు గ్రామాల్లో ఎక్కువ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని జోగి రమేష్ తెలిపారు నిధులు ఇవ్వటమే నా వంతు అని పనులు దగ్గరుండి చేయించుకోవటం మీ వంతు అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలియజేశారు ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రతిపక్షానికి చెంప చెల్లుమనిపించిదని అన్నారు అనంతరం వైసీపీ నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్పిపి పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు వంచుకొని ఆనందోత్సాహంతో మునిగితేలారు దీంతో వైయస్సార్ సిపి పార్టీ కార్యాలయం కార్యకర్తలతో పండుగ వాతావరణం నెలకొంది

## ఏటూరు ఎంపీటీసీ పాటిబండ్ల సావిత్రికి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు



నందిగామ, 19 సెప్టెంబర్ ప్రజాపాలనప్రతినిధి: మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఏటూరు తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా గెలుపొందిన పాటిబండ్ల సావిత్రి సౌమ్యని తన కార్యాలయంలో మర్యాదపూర్వకం గా కలవడం జరిగినది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య ఆమెను దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు సమాజంలో అరుదైన గౌరవం ఉంది: ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు






గుంటూరు, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: న్యాయవాదులకు సమాజంలో అరుదైన గౌరవం ఉందని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీ కృష్ణ దేవరాయలు అన్నారు.గుంటూరు పట్టణంలో, మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు.. ఆంధ్రప్రదేశ్ బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్వర్యంలో జరిగిన.. రాష్ట్ర స్థాయి ఉచిత మోడల్ లా సెట్ – 2021 పరీక్ష ప్రారంభోత్సవ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. న్యాయవాదులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రతి విభాగానికి ఒక న్యాయవాది ఏర్పాటు చేసే సన్నాహాలు ఉన్నాయని అన్నారు. న్యాయవాదులకు సమాజంలో అరుదైన గౌరవం ఉందని అన్నారు. లా చదవబోయే విద్యార్థులకు ఇలాంటి ముందస్తు పరీక్షలు నిర్వహించటం పట్ల అసోసియేషన్ సభ్యులను ఎంపీ అభినందించారు. విద్యార్థులు మంచి న్యాయవాదులు గా రూపొంది.. సమాజ హితానికి పాటుపడాలని ఎంపీ గారు సూచించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పల్లపు కృష్ణ , వైసీపీ లీగల్ రాష్ట్ర కమిటీ సభ్యులు పోలూరి వెంకటరెడ్డి పలువురు ముఖ్యులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల ఫలితాలలో మెరిసిన వైసిపి మహిళామణులు



పెనుగంచిప్రోలు 20సెప్టెంబర్ (ప్రజాపాలనప్రతినిధి)పెనుగంచిప్రోలు మండలంలో జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల ఫలితాలలో మెరిసిన మహిళామణులు, పెనుగంచిప్రోలు మండల జడ్పిటిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్ల.నాగమణి 12309 ఓట్ల ఆధిక్యంతో గెలుపు, పెనుగంచిప్రోలు-1 జంగం వీరమ్మ (వైసీపీ) 952 ఓట్ల ఆధిక్యంతో, పెనుగంచిప్రోలు-2 చాట్ల సుశీల(వైసీపీ)1025 ఓట్ల ఆధిక్యంతో, పెనుగంచిప్రోలు-4 కాకాని శ్రవంతి(వైసీపీ)798 ఓట్ల ఆధిక్యంతో, గుమ్మడి దురు బారు సుధారాణి(వైసీపీ)1369 ఓట్ల ఆధిక్యంతో, అనిగండ్లపాడు-1 పొందూరు విజయలక్ష్మి (టీడీపీ )375 ఓట్ల ఆధిక్యంతో, అనిగండ్లపాడు-2 దోసపాటి స్వర్ణ లత(వైసీపీ) 34 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు వీరి కి ఎన్నికల అధికారి గెలుపొందిన పత్రాన్ని అందజేశారు వీరు గెలుపుకు కృషి చేసిన ప్రజలందరికీ వీరు శుభాకాంక్షలు తెలియజేశారు.


SNEHA CLUB — PAY BACK TO SOCIETY

## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 20, సెప్టెంబరు 2021

# సాధికారతకు నిలువెత్తు రూపం

ఒకటిన్నర దశాబ్దంపైగా జర్మనీ చాన్స్‌లర్‌గా ఉన్న ఏంజెలా మెర్కెల్ ఈనెలలో పదవీ విరమణ చేయనున్నారు. తన వాస్తవికమైన, ఏకీకరణ రాజకీయాల కారణంగా ప్రపంచ నేతల్లో ఒకరిగా పేరుపొందారు. దేశ అత్యున్నత పదవిని అలంకరించిన మొదటి మహిళా చాన్స్‌లర్‌గా, తొలి తూర్పు జర్మనీ వ్యక్తిగా చరిత్రలో నిలిచి ఉంటారు. సాధికారతకు ఆమె నిలువెత్తు రూపం. ఆమె వ్యక్తిత్వం, రాజకీయాలు, ఆమె కనిపించే తీరు ఈ సాధికారతకు ప్రతిబింబమై నిలిచాయి. వ్యక్తిత్వపరంగా ఎలాంటి ఆకర్షణా లేని ఒక మహిళ ప్రతీ ఒక్క ప్రతిపక్ష పార్టీని తోసిరాజని, ఎన్నిక తర్వాత ఎన్నికలో ఓటర్ల విశ్వాసాన్ని పొందుతూ రావడం అరుదైన విషయం. మెర్కెల్ హయాంలో భారత్‌కి జర్మనీ మద్దతు గణనీయంగా పెరుగుతూ వచ్చింది. జర్మనీ నాయకత్వం భవిష్యత్తులో ఎలా రూపుదిద్దుకోనుందని మన దేశం నిశితంగా పరిశీలిస్తోంది. పాశ్చాత్య ప్రపంచంలో సుదీర్ఘకాలం కొనసాగిన రాజకీయ నేతల్లో ఒకరైన ఏంజెలా మెర్కెల్ ఈ నెలలో పదవీ విరమణ చేయనున్నారు. అత్యంత ప్రజాదరణ పొందిన ఈ మహిళా చాన్స్‌లర్ 21వ శతాబ్ది జర్మన్ రాజకీయాల్లో నిర్వహించిన పాత్రను రెండు దశలుగా విభజించాలి. 67 సంవత్సరాల వయసున్న మెర్కెల్ దేశ అత్యున్నత పదవిని అలంకరించిన మొదటి మహిళా చాన్స్‌లర్‌గా, తొలి తూర్పు జర్మనీ వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారు. తన రాజకీయ గురువు హెల్మెట్ కోల్ తర్వాత ఆధునిక యుగంలో సుదీర్ఘ కాలం జర్మనీ అధినేతగా పనిచేసిన రెండో వ్యక్తి ఈమే. ఒక మహిళా నేతగా, సైంటిస్టుగా, సాధారణ గృహిణిగా మెర్కెల్‌ని వర్ణిస్తూ ఇదివరకే ఎన్నో పుస్తకాలు, డాక్యుమెంటరీలు వచ్చాయి. డజన్లకొద్దీ వ్యాసాలు రాశారు. కానీ జర్మనీకి చెందిన అత్యంత ప్రభావిత చాన్స్‌లర్‌గా ఆమె నాయకత్వం గురించి ఎవరూ సరిగా వర్ణించలేకపోయారు. ఆమె సమకాలీన నేతలు బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జి డబ్ల్యుబుష్ క్రియాశీలక రాజకీయాలనుంచి తప్పుకున్నారు. ఆమె సమకాలిక నేతల్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక్కరే ఇప్పటికీ రాజకీయాల్లో కొనసాగుతున్నారు. మెర్కెల్ శక్తియుక్తులు అసామాన్యం. సంక్లిష్టమైన పరిస్థితుల్లో ఆమె తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు, ఆమె నాయకత్వ నైపుణ్యాలను జర్మనీ ఇక చూడలేదు. అనేక ప్రాంతాల నుంచి అనేక కారణాలతో వస్తున్న వలస ప్రజలను ఆహ్వానిస్తూ జర్మనీ సరిహద్దులను తెరిచిన సాహస నాయకత్వం ఆమెది. అంతేకాకుండా 2000 సంవత్సరంలో ముంచుకొచ్చిన ఆర్థిక మాంద్యం నుంచి యూరోపియన్ యూనియన్‌ని బయటపడేయడంలో మెర్కెల్ నిర్ణయాత్మక ప్రభావం వేశారు. అంతర్జాతీయ సంబంధాలను, భౌగోళిక వ్యూహాత్మక, రాజకీయాలను అర్థం చేసుకోవడంలో ఆమె ప్రతిభ ప్రశంసనీయం. అయితే అతి సంక్లిష్టమైన అంతర్జాతీయ సంక్షోభాల పొడవునా ఆమె పాటించిన వాస్తవికవాద ఆచరణ ఆమెను ఆధునిక జర్మనీ రాజకీయాల్లో సమున్నతంగా నిలబెట్టింది. జర్మన్లు తొందరపాటు స్వభావం కలిగినవారు. కోవిడ్-19 మహమ్మారిని ఎదుర్కోవడంలో జర్మనీని నాయకురాలిగా ప్రపంచం చూస్తుండగా, జర్మన్లు మాత్రం తమ నాయకత్వంపై అనుమానాలు పెట్టుకున్నారు. కానీ భారత్ వంటి దేశాల్లో పరిస్థితులు ఎంతగా దిగజారిపోయాయో చూసిన తర్వాత మెర్కెల్ నేతృత్వంలోని జర్మనీ పరిస్థితి మరీ అంత తీసికట్టుగా లేదని జర్మన్లు అభిప్రాయానికొచ్చారు. జర్మన్లు తమ నేతను ఎలా చూస్తారు అనేందుకు ఇది ఒక ఉదాహరణ కూడా. గత 16 సంవత్సరాలలో మెర్కెల్ జనామోద రేటింగులు ప్రారంభంలో విమర్శలకు దారితీశాయి. కానీ ఈరోజు జర్మనీ ప్రజలు మెర్కెల్‌కి దన్నుగా ఉన్నారు. ఇప్పుడామె అయిదోసారి చాన్స్‌లర్ పదవికి పోటీ చేసినా జర్మన్లు ఆమెనే గెలిపిస్తారంటే సందేహమే లేదు. గత సంవత్సరం కూడా ఆమెను 57 శాతం రేటింగుతో జర్మన్లు ఆమోదించడమే దీనికి తార్కాణం. స్వదేశంలోనే కాదు, యూరోపియన్ పౌరులు సైతం మెర్కెల్ పట్ల విశేషాదరణ చూపారు. విదేశీ సంబంధాలపై యూరోపియన్ కౌన్సిల్ నిర్వహించిన సర్వే ప్రకారం, ఈయూ అధ్యక్షుడు కావడానికి మెర్కెల్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మెక్రాన్‌లలో ఎవరికి అవకాశం ఉంది అనే ప్రశ్నకుగాను మెర్కెల్‌కే ఎక్కువమంది ఓటేశారు. ఈయూ సభ్యదేశాల్లో ఆమెకు 52 నుంచి 58 శాతం ఆమోదం లభించగా మెక్రాన్‌కి కేవలం 6 నుంచి 11 శాతం మాత్రమే ఆమోదం లభించడం గమనార్హం. అమెరికా ఫస్ట్ అనే ట్రంప్ పాలనా విధానాలకు వ్యతిరేకంగా నిలబడిన మెర్కెల్ ప్రపంచ నాయకుల ప్రశంసలందుకున్నారు. అలాగే సమీకృత అభివృద్ధికి, బహుళ సంస్కృతికి ఆమె నిర్వచనంగా నిలి చారు. అత్యంత మితవాద పక్షమైన ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ పార్టీ పార్లమెంటులో మొట్టమొదటిసారిగా ప్రాతినిధ్యం లభించిన వాతావరణంలోనూ ఆమె తన విధానాలను కొనసాగించారు. ప్రపంచక్రమాన్ని సమతుల్యం చేయడం వైపుగా ప్రపంచ నాయకత్వం స్పందించడానికి ఆమె ఒక కాంతిరేఖలా మారారు. ఒక మత బోధకుడి కుమార్తెగా సిగ్గును అలంకారంగా చేసుకున్న మెర్కెల్ ఆధునిక యూరప్ సాధికారికమైన నేతల్లో ఒకరుగా వెలుగొందారు. తన సొంత క్రిస్టియన్ డెమోక్రాటిక్ యూనియన్ పార్టీ నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ ఆమె తన పంథానుంచి వెనుదిరగలేదు. కొంతమంది జర్మన్లు ఆమెను నిరాసక్తత కలిగిన మహిళగా పిలిచారు. జర్మనీలోని ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా ఆమెకు వ్యతిరేకంగా జనాకర్షక నేతను ఎందుకు నిలబెట్టలేదని కొందరు ప్రశ్నిం చారు. కానీ జర్మనీలో గణనీయ సంఖ్యలో ప్రజలు ఆమెను విశ్వసిం చారు. ఎందుకంటే జర్మన్లకు ఒకరకమైన భద్రతను ఆమె కలిగించారు. ఆమెకు సరిసమాన స్థాయిలో నిలిచే నేతలు ఎవరూ లేరని ఒక తరం ఓటర్లు భావించారు. ఈ జర్మనీ మాత.. సామాజిక, రాజకీయ ప్రభావాలతో పనిచేసే మీడియాను తనకు అనుకూలంగా మార్చుకుని సామరస్యత సాధించారు. సాధికారతకు నిలువెత్తు రూపమై ఆమె నిలి చారు. ఆమె వ్యక్తిత్వం, రాజకీయాలు, ఆమె కనిపించే తీరు ఈ సాధికారతకు ప్రతిబింబమై నిలిచాయి. చివరకు ఆమె వేషధారణ, ఫ్యాషన్ కూడా స్థిరంగా కొనసాగుతూ వచ్చింది. వ్యక్తిత్వపరంగా ఎలాంటి ఆకర్షణా లేని ఒక మహిళ ప్రతీ ఒక్క ప్రతిపక్ష పార్టీని తోసిరాజని, ఎన్నిక తర్వాత ఎన్నికలో ఓటర్ల విశ్వాసాన్ని పొందుతూ రావడం అరుదైన విషయం. ఒక దశలో హెల్మెట్ కౌల్ 'చిన్నమ్మాయి'గా ఈసడింపునకు గురైన మెర్కెల్ ప్రపంచంలోనే అత్యంత ప్రభావిత నేతల్లో ఒకరుగా ప్రసిద్ధి చెందారు. మెర్కెల్ అనంతరం ఇండో-జర్మన్ సంబంధాలు భారత ప్రధాని నరేంద్రమోదీ, జర్మనీ చాన్స్‌లర్ మధ్య మిత్రుత్వం గురించి ఇప్పటికే చాలా చెబుతూ వచ్చారు. భారత్‌కి సంబంధించి నంత వరకు ఆరవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అయిన జర్మనీ నాయకత్వం భవిష్యత్తులో ఎలా రూపుదిద్దుకోనుందని మన దేశం నిశి తంగా పరిశీలిస్తోంది. మెర్కెల్ హయాంలో భారత్‌కి జర్మనీ మద్దతు గణనీయంగా పెరుగుతూ వచ్చింది. అంతేకాకుండా సాంకేతిక, సహకార పథకాల్లో భారత్‌కి సహాయం చేస్తున్న అగ్రదేశాల్లో జపాన్‌తోపాటు జర్మనీ కూడా చేరిపోయింది. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం కోసం జర్మనీ మద్దతును భారత్ పొందగలి గింది. ఆసియా ప్రాంతంలో సమీకరణల రీత్యా భారత్‌కు ఇక ముందు కూడా జర్మనీ మద్దతు కొనసాగించవచ్చు. ఆసియా ప్రాంతంలో చైనా ఆధిపత్యాన్ని, దాని దూకుడు ఆర్థిక విధానాలను మెర్కెల్ అదుపు చేయలేకపోయింది. తాజాగా జర్మనీ విడుదల చేసిన ఇండో%--%పసిఫిక్ విధాన పత్రం సరైన దిశలోనే ఉన్నప్పటికీ, భవిష్యత్తులో ఏం జరుగుతుందనేది ఊహాజనితంగానే ఉంటుంది. యూరోపియన్%--%భారత్ మధ్య ఎఫ్‌టీఏ చర్చలు దశాబ్ద కాలంగా అసంపూర్తిగా సాగుతున్నాయి. భారత్, జర్మనీలు తమ మధ్య 70 ఏళ్లపాటు సాగుతున్న దౌత్య సంబంధాలకు ఇటీవలే వేడుక చేసుకున్నాయి కానీ ఇరుదేశాల మధ్య లోతైన సంబంధాలు ఇంకా ఏర్పడలేదు. భారత్‌తో కుదుర్చుకున్న పి.75%--%1 సబ్‌మెరైన్ ప్రోగ్రాం నుంచి బయటకు వచ్చింది. దీంతో జర్మనీ రక్షణరంగ కంపెనీలు దాదాపుగా భారత్‌లో లేకుండాపోయాయి. సెప్టెంబర్ 26న జర్మనీ తన తదుపరి నేతను ఎంపిక చేసుకోవడానికి సిద్ధపడుతోంది. తనకు ఎంతో అవసరమైన విరామాని కి సిద్ధమవుతున్నట్లు ఎంజెలా మెర్కెల్ ఇప్పటికే స్పష్టంచేసి ఉన్నారు. దీంతో, ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన మహిళా నేత బెర్లిన్‌లో తన నివాసానికి సమీపంలోని సూపర్ మార్కెట్‌లో సరుకులు కొనుగోలు చేస్తూ కనిపించవచ్చు.

# బొమ్మల్లా మారుతున్న బిజెపి ముఖ్యమంత్రులు



మేడిపండు చందంగా మారిన బిజెపి అభద్రత దీనికి మూల కారణం. ప్రత్యర్థులపై కేంద్ర సంస్థల ప్రయోగం, ఫిరాయింపులను ప్రోత్సహించడం దీనికి మరో కోణం. మోడీ మోత, మత రాజకీయాలు గట్టెక్కించగల స్థితి మారిపోయి ఆయన పట్ల ఆదరణ తగ్గుముఖం పట్టినట్టు సర్వేలు, ఎన్నికలు కూడా వెల్లడిస్తున్న పూర్వ రంగంలో, రైతాంగ ఆందోళన, కార్పొరేట్లకు సర్వం ధారాదత్తం చేస్తున్న తీరుపై నిరసన, దేశవ్యాపిత ఉద్యమాలుగా బంద్‌లుగా మారుతున్న నేపథ్యంలో ఇలాంటి కాయకల్ప చికిత్సలు బిజెపిని గట్టెక్కించడం సులభంగా జరిగేది కాదు. ఏడడుగులు వేస్తే వారు వీరవుతారని సామెత. ఏడేళ్లు కేంద్ర పాలనలో బిజెపి నేతలు అచ్చంగా ఆమాటను గుర్తుచేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యమంత్రులను కీలుబొమ్మల్లా మార్చిన తీరును పునరావృతం చేస్తున్నారు. అంతకంటే వేగంగా. ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా ద్వయం ఈ మూడు మాసాలలో అయిదుగురు ముఖ్యమంత్రులను మార్చేశారు. 2014లో మోడీ అధికారం చేపట్టాక వారే ఎంపిక చేసిన 20 మంది ముఖ్యమంత్రులలో తొమ్మిది తలకాయలు మారాయి. ఇది పాలక పార్టీలో పాతుకుపోయిన అవిశ్వాసానికి ప్రతిబింబమా? పార్టీలో ప్రభుత్వాలలో తమ మాటకు తిరుగు లేదనే ఆధిపత్యాన్ని ప్రదర్శించడానికి ఇదో మార్గంగా ఎంచుకున్నారా? ముఖ్యమంత్రులను దిష్టిబొమ్మలుగా చేయదల్చుకున్నారా? శాసనసభల ఎన్నికలలో మోడీ మ్యాజిక్ పని చేయడం లేదు గనక విగ్రహాలు మార్చి మాయ చేయాలనుకుంటున్నారా?

ఒకే చోట మూడు సార్లు మార్పు

ఉత్తరాఖండ్‌లో వరుసగా మూడు సార్లు ముఖ్యమంత్రులను మార్చడంతో ఈ ప్రహసనం మొదలైంది. త్రివేంద్ర సింగ్ రావత్ స్థానంలో 2021 ఫిబ్రవరి లోనే తీరథ్ సింగ్ రావత్‌ను నియమించారు. వచ్చే ఏడాది ఆరంభంలో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు వస్తాయి గనక ముందస్తు జాగ్రత్తగా ఈ మార్పు జరిగిందనుకున్నారు. గత మే నెలలో జరిగిన శాసనసభ ఎన్నికల ఫలితాలు చూశాక ఈ అంచనా మారింది. తీరథ్ సింగ్ రావత్ ఆరెస్సెస్ మార్కు హిందుత్వ వాదాన్ని శ్రుతిమించి నెత్తికెత్తుకుని పాలనలో అసమర్థత చాటుకున్నారు. ఎం.పి గా వున్న ఈయన సెప్టెంబరు లోగా శాసనసభకు ఎన్నిక కావాల్సి వుండింది. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఇరకాటంలో పెట్టడం కోసం ఉప ఎన్నికలను వాయిదా వేస్తున్నట్టు ప్రచారం సాగింది. ఆ ముసుగులో తీరథ్ సింగ్‌ను తప్పించి పుష్కర్ సింగ్ దామీని ఎన్నుకున్నారు.

యెడ్డికి స్వస్తి

కర్ణాటకలో గాలి జనార్ధనరెడ్డి వంటి బడా బాబులకు లోబడిపోయి లింగాయత్ కార్డు కూడా ప్రయోగించి తొలి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన యెడ్యూరప్ప ఆ అవినీతి ఆరోపణల తోనే గతంలో తొలగించబడ్డారు. స్వంతంగా పార్టీ పెట్టుకుని విఫలమై మళ్లీ బిజెపిలో చేరారు. కుమారస్వామి ప్రభుత్వాన్ని కూలదోయడంలో కీలక పాత్ర వహించి మళ్లీ సిఎం అయ్యారు. 78 ఏళ్ల యెడ్యూరప్పను మార్చడం జరుగుతుందని కథనాలు వస్తున్నా ఆయన ముఠాలను సమీకరిస్తూ నెట్టుకొచ్చారు. అయినా అధిష్టానం తన స్థానంలో బసవరాజ్ బొమ్మైని ఎంపిక చేసింది. దక్షిణాదిన తమకు అవకాశమున్న ఒకే రాష్ట్రంలో మళ్లీ గెలవడం కష్టమన్న అంచనానే ఇందుకు కారణమన్నది స్పష్టం. అయినా ఇప్పటికీ బొమ్మై తో ఎడ్యూరప్ప వర్గం సఖ్యతగా వుండటం లేదు. అనేక నిర్ణయాలు బెడిసికొడుతున్నాయి. ఈ మధ్యనే గాలి జనార్ధనరెడ్డికి స్వంత జిల్లా బళ్లారిలో పర్యటించేందుకు బెయిలు నిబంధనలు సడలించి సుప్రీం అనుమతినిచ్చింది. ఆ వర్గాన్ని సంతృప్తిపర్చేందుకు బసవరాజ్ ఎన్ని తంటాలు పడినా యెడ్యూరప్ప లోలోపల మంత్రాంగం సాగిస్తున్నారు.

అస్సాంలో ఆరంభం

మొన్న మే మాసంలో బిజెపి అధికారం నిలబెట్టుకున్న రాష్ట్రం అస్సాంలో ముఖ్యమంత్రి శర్బానంద సోనేవాల్‌ను గాక హేమంత బిస్వాస్ శర్మను నియమించినపుడే ఈ మార్పులు మొదలైనాయి. ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా శర్మ గతసారి ఎన్నికల ముందు కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరారు. రాగానే సిఎం ను చేస్తే జీర్ణం కాదనే సంకోచంతో అప్పటికి సోనేవాల్‌ను ఎంపిక చేసి శర్మకు ఈశాన్య రాష్ట్రాల బాధ్యత అప్పగించారు. ఆయన ఫిరాయింపు ఎత్తుగడలతో చాలా చోట్ల బిజెపి కి అధికారంలో చోటు సాధించారు. అస్సాం పీఠం ఎక్కిస్తే ఆరెస్సెస్‌ను మెప్పించడంకోసం అడుగడుగునా అతిగా వ్యవహరిస్తున్నారు.

స్వంత పీఠం గుజరాత్‌లో...

ఇవన్నీ ఒక ఎత్తు కాగా మోడీ స్వంత రాష్ట్రమైన గుజరాత్‌లో విజయ రూపానీని తప్పించి భూపేంద్ర పటేల్‌ను పూర్తి కొత్త మంత్రులతో నియమించారు. ఈ ఏడేళ్లలో గుజరాత్‌లో ఇది మూడో మార్పు. మోడీ ప్రధాని కాగానే ఆనందీబెన్ పటేల్‌ను ఎంపిక చేశారు. తర్వాత రూపానీని తెచ్చారు. 2017లో అత్తెసరు మెజార్టితోనే అధికారానికి రావడం, పరిపాలన అసమర్థంగా సాగడం, ఇటీవల కోవిడ్‌ను ఎదుర్కోవడంలో ఘోర వైఫల్యం మార్పునకు కారణాలుగా చెబుతున్నారు. అయితే దీని బాధ్యత మోడీకే ఆపాదించాల్సి వుంటుంది. అక్కడ ముఖ్యమంత్రిగా ఎవరిని కూర్చోబెట్టినా వాస్తవాధికారం ఆయన చేతిలోనే పెట్టుకున్నారు. మోడీకి అత్యంత విశ్వాసపాత్రుడైన కైలాసనాథన్ అనే అధికారి ముఖ్యమంత్రి కార్యాలయంలో నిజమైన నిర్ణయాధికారం చలాయిస్తుంటారు. ఆయనకు మూడుసార్లు పదవీకాలం పొడగించారు. గుజరాత్ అంతటా మోడీ ప్రచారమే నడుస్తుంటుందిగాని రాష్ట్ర నేతలది కాదు. ఆనందీ బెన్‌ను ఎన్నికలకు 16 నెలల ముందు, రూపానీని 15 నెలల ముందు తప్పించారు. గుజరాత్ నమూనాను చూపించి దేశంలో గెలిచిన వారు అక్కడే ఎందుకు ఇన్ని మల్లగుల్లాలు పడుతున్నారు? రాష్ట్రాలలోనూ తన బొమ్మతోనే గెలుస్తామని బీరాలు పోయే మోడీ సి.ఎం లను ఎందుకు మారుస్తారు? వారిని మార్చడం ద్వారా పార్టీ రాజకీయ బాధ్యతనే గాక వ్యక్తిగతంగా తన భారం కూడా దింపుకుంటారన్న మాట.

మరో ఆరు రాష్ట్రాల పరిస్థితి

దేశంలో కాంగ్రెస్‌కు మూడు రాష్ట్రాలుంటే బిజెపికి స్వంతంగా పది రాష్ట్రాలు మిగిలాయి. వీటిలో గోవా, హిమాచల్ ప్రదేశ్ (ఉత్తరాఖండ్‌తో సహా) చేజారిపోవచ్చని మోడీ బృందం భావిస్తున్నది. హిమాచల్ ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్, హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ కూడా వేటు పడుతుందని సిద్ధమై వున్నారు. మహారాష్ట్రలో దేవేంద్ర ఫడ్నవిస్, జార?ండ్‌లో రఘువీరదాస్ ఇప్పటికే పదవి కోల్పోయారు. అన్నిటికన్నా పెద్ద రాష్ట్రమైన యు.పి లో యోగి ఆదిత్యనాథ్‌ను మార్చబోయి చివరి నిముషంలో ఆగారు. మధ్యప్రదేశ్ లోనూ శివరాజ్ సింగ్ చౌహాన్ గాక కొత్తవారి నాయకత్వంలో వెళితే ఉపయోగమని అంచనాలు వేస్తున్నారు. గుజరాత్‌లో లాగే అక్కడ కూడా హఠాత్తుగా ఈ మార్పు జరిగితే ఆశ్చర్యపోనవసరం లేదు. ఇదంతా మోడీ షా ద్వయం ఆధిపత్య ప్రదర్శనగా కొంతమంది చెబుతున్న వివరణ పాక్షికమైంది మాత్రమే. మేడిపండు చందంగా మారిన బిజెపి అభద్రత దీనికి మూల కారణం. త్రిపుర వంటి చోట ఘోరమైన నిర్బంధానికి, దాడులకు తెగబడుతున్నారు. ప్రత్యర్థులపై కేంద్ర సంస్థల ప్రయోగం, ఫిరాయింపులను ప్రోత్సహించడం దీనికి మరో కోణం. మోడీ మోత, మత రాజకీయాలు గట్టెక్కించగల స్థితి మారిపోయి ఆయన పట్ల ఆదరణ తగ్గుముఖం పట్టినట్టు సర్వేలు, ఎన్నికలు కూడా వెల్లడిస్తున్న పూర్వరంగంలో, రైతాంగ ఆందోళన, కార్పొరేట్లకు సర్వం ధారాదత్తం చేస్తున్న తీరుపై నిరసన, దేశవ్యాపిత ఉద్యమాలుగా బంద్‌లుగా మారుతున్న నేపథ్యంలో ఇలాంటి కాయకల్ప చికిత్సలు బిజెపిని గట్టెక్కించడం సులభంగా జరిగేది కాదు. ముచ్చటగా ముగ్గురే ముఖ్యమంత్రులున్న కాంగ్రెస్ పరిస్థితి ఇంకా అధ్వాన్నం. పంజాబ్‌లో రెండోసారి ముఖ్యమంత్రి అయిన కెప్టెన్ అమరీందర్‌సింగ్...కొత్త పిసిసి అధ్యక్షుడు నవజోత్‌సింగ్ సిద్ధు దాడి భరించలేక రాజీనామా చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో భూపేష్ భగల్, ఐ.ఎస్.సింగ్ దేవ్ నుంచి, రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ నుంచి ఇలాగే సవాళ్లు ఎదుర్కొంటున్నారు. రాహుల్, ప్రియాంక గాంధీలు వారిని మారుస్తారనే అంచనాలున్నాయి. మరి ఆ పార్టీ కూడా బిజెపితో పోటీ పడుతుందా ?

## కంచికచర్ల మండలంలో రెండుచోట్ల టిడిపి విజయం



కంచికచర్ల, సెప్టెంబర్ 19 ఇది ప్రజాపాలనప్రతినిధి: మండలం లో మొత్తం 20 ఎంపీటీసీ స్థానాలకు గాను రెండు చోట్ల టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. కంచికచర్ల మండలం పరిటాల 2 సెగ్మెంట్ నుండి మం డల టిడిపి అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ కోగంటి వెం కట సత్యనారాయణ (బాబు ) 411 ఓట్ల భారీ మెజా రిటీతో విజయం సాధించారు. మొత్తం 2079 ఓట్లు పోలవ్వగా టిడిపి అభ్యర్థి కోగంటి బాబు కు 1223 ఓట్లు రాగా, వైసిపి అభ్యర్థి చింతా రవీంద్రనాథ్ కు 812 ఓట్లు వచ్చాయి. నోటాకు 14 ఓట్లు పడగా , 30 ఓట్లు చెల్లుబాటు కాలేదు. దీంతో కోగంటి బాబు 411 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించినట్లు రిట ర్నింగ్ అధికారి తెలిపారు. 2014 లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల కోగంటి జడ్పీటీసీ గా ఎన్నికై నియో జకవర్గ స్థాయిలో టిడిపి కి బలమైన నాయకుడు గా గుర్తింపు తెచ్చుకున్నారు. అలాగే మండలం లోని గ నిఆత్కూరు యంపీటీసీ గా టీడీపీ అభ్యర్థి వెంపరాల వెంకటేశ్వరరావు వైసిపి అభ్యర్థి దామినేని శివరాం ప్ర సాద్ పై 93 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మొత్తం 2079 ఓట్టు పోలవ్వగా టిడిపి అభ్యర్థి కి 1223 ఓట్లు రాగా, వైసిపి అభ్రర్ధి కి 812 ఓట్లు వచ్చాయి. నోటాకు 17 ఓట్లు రాగా,6 ఓట్లు చెల్లుబాటు కాలేదు. దీంతో టి డిపి అభ్యర్థి వెంపరాల వెంకటేశ్వరరావు 93 ఓట్ల మె జారిటీతో విజయం సాధించినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## గ్రామ సంరక్షణ కోసం ఉమెన్ పెండ్లి టీం" ఏర్పాటు చేసిన మహిళాపోలీస్ సజినీరాణి




విజయవాడ సెప్టెంబర్ 19 ప్రజా పాలన ప్రతినిధి:విజ యవాడ రూరల్ మండలం పాతపాడు గ్రామ సచి వా లయం నందు "యువతపై సోషల్ మీడియా దుష్ప్ర భావం " అవగాహన కార్యక్రమాన్ని, పాతపాడుమహి ళాపోలీస్ మేడూరిసజినీరాణిలి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా పరిచయం, నిత్య జీ వితంలో వాటి అవసరం, ఉపయోగం, మరియు దు ష్ప్రభావాలగురించి వివరించి, గ్రామ ప్రజలు సోషల్ మీడియాతో ఎంత అప్రమత్తంగా ఉండాలో, సైబర్ స మస్యలు వచ్చినప్పుడు ఏమి చెయ్యాలో సూచించా రు.అలాగే, మన రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న నేరాలను,నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపె ట్టిన వివిధ చట్టాలగురించి పాతపాడు సచివాలయ పరిధిలోని 4 గ్రామాలైన అప్పారావుపేటమం గళాపు రంసీతరామపురంమరియు పాతపాడుగ్రామాల్లో మ హిళా పోలీస్ మేడూరి సజినీ రాణి పోలీస్ డిపార్ట్మెం ట్ ఆదేశాల మేరకు ఉమెన్ ఫ్రెండ్లీ టీం ఏర్పాటు చేసి మహిళలభద్రతచట్టాలపైఅవగాహనకార్యక్రమాలు" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళల కొరకు ఉన్న చట్టాలు, వాటి ఆవశ్యకత గురించి వివ రించారు. గ్రామ ప్రజలు, గ్రామం లో జరిగే చెడు విష యాలు గురించి ఎప్పటికప్పుడు మహిళా పోలీస్ కి సమాచారం ఇవ్వడం వల్ల నేరాలు జరగకుండా జాగ్ర త్త పడొచ్చు అని చెప్పారు.ఈ కార్యక్రమాలకి ముఖ్య అతిథులుగా "నున్న పోలీస్ స్టేషన్ఎస్సై హైమావతిగ, పాతపాడు గ్రామసర్పంచ్ సుజాత విజయవాడ రూ రల్ మండల కన్వీనర్ దేవగిరిఓంకార్, అప్పారావు పే ట 11 వ వార్డు మెంబరు నాగసింహాచలం మరియు 12 వ వార్డు మెంబర్ శివరామకృష్ణ పాల్గొన్నారు.

## కంచికచర్ల 6వ సెగ్మెంట్ లో బిఎస్పీ విజయం



కంచికచర్ల సెప్టెంబర్ 19 ప్రజాపాలనప్రతినిధి : మండల పరిషత్ ఎన్నికల్లో కంచికచర్ల 6 వ సెగ్మెంట్ నుం డి బిఎస్పీ అభ్యర్థి గా పోటీ చేసిన బర్రె ఉ దయ్ కిరణ్ వైసిపి అభ్యర్థి అమర్లపూడి భిక్షాలు పై79 ఓట్ల మెజా రిటీతో గెలుపొందారు. ఆదివారం స్థానిక మార్కెట్ యార్డ్ లో జరిగిన ఓట్ల లెక్కింపు లో 6 వ సెగ్మెంట్ లెక్కింపు తీవ్ర ఉత్కంఠతను రేపింది. మొత్తం 1598 ఓట్లు పోలవ్వగా బీఎస్పీ అభ్యర్థి బర్రె ఉదయ్ కిరణ్ కు 729 ఓట్లు రాగా, వైసిపి అభ్యర్థి అమర్లపూడి భి క్షాలు కు 650 ఓట్లు వచ్చాయి. టిడిపి కి 91, బిజెపికి 10 ఓట్లు రాగా, 56 ఓట్లు చెల్లుబాటు కాలేదు.

## అల్వాల ఎంపీటీసీ గా బి.లలితమ్మ



గోనెగండ్ల, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: అల్వాల గ్రామానికి చెందిన బి.లలితమ్మ గోనెగండ్ల వైస్సార్ సీపీ జడ్పీటీసీ విజేత 16249 మెజారిటీ.. అలాగే ఆర్.వెంకట రామిరెడ్డి తమ సమీప అభ్యర్థిపై 1100పై మెజార్టీతో గెలుపొందారు.. అల్వాల సంబరాలు చేసుకున్న వైసీపీ నాయకులు.. అల్వాల గ్రామానికి చెందిన ఆర్.వెంకటరామి రెడ్డి గారు మరియు గ్రామ ఎంపీటీసీ గాను అదే గ్రామానికి చెందిన బి. లలితమ్మ మండల జడ్పీటీసీ గాను వైస్సార్ సీపీ తరుపున పోటీ చేసి ఇద్దరు ఘన విజయం సాధించడంలో అల్వాల గ్రామంలో సంబరాలు మిన్నంటాయి... ఈ కార్యక్రమంలో వైస్సార్ సిపి సీనియర్ నాయకులు ఆర్. ప్రమోద్ కువమార్ రెడ్డి,గిడ్డయ్య,నరసప్ప, రాముడు,నారాయణ రెడ్డి,కర్రెన్న,శిఖామని,భతకన్న ,అశోక్ మొదలగు వారు పాల్గొన్నారు

# జడ్పీ, ఎంపీటీసీ ఎన్నికల్లో క్లీన్ స్వీప్: మంత్రి కొడాలి నాని




గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 19: కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలో జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) క్లీన్ స్వీప్ చేశారు. నియోజకవర్గం పరిధిలోని గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు జడ్పీటీసీ స్థానాలను వైసీపీ అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. అలాగే మూడు మండలాల్లో ఎన్నికలు జరిగిన 27 ఎంపీటీసీ సెగ్మెంట్స్ లో కూడా వైసీపీ అభ్యర్థులే విజయం సాధించారు. గుడివాడ రూరల్ జడ్పీటీసీగా గోళ్ళ రామకృష్ణ 3 వేల 992 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. నందివాడ జడ్పీటీసీగా కందుల పద్మకుమారి 9,246 ఓట్ల మెజార్టీతో, గుడ్లవల్లేరు జడ్పీటీసీగా ఉప్పాల హారిక 12,644 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గుడివాడ రూరల్ మండలంలో ఆరు ఎంపీటీసీ సెగ్మెంట్లు ఉన్నాయి. ఎన్నికలకు ముందే దొండపాడు సెగ్మెంట్ ను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకుంది. ఎన్నికలు జరిగిన చిరిచింతల, చౌటపల్లి, మోటూరు, రామనపూడి, శరీగొల్వేపల్లి ఎంపీటీసీ సెగ్మెంట్లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. నందివాడ మండలంలో మొత్తం 11 ఎంపీటీసీ సెగ్మెంట్లు ఉన్నాయి. ఎన్నికలకు ముందే రుద్రపాక, పోలుకొండ, దండిగానపూడి, తమిరిశ ఎంపీటీసీ స్థానాలను వైసీపీ ఏకగ్రీవం చేసుకుంది. ఎన్నికలు జరిగిన నందివాడ, జొన్నపాడు, పుట్టగుంట, అరిపిరాల, తుమ్మలపల్లి, కుదరవల్లి, ఇలపర్రు ఎంపీటీసీ సెగ్మెంట్ లో వైసీపీ అభ్యర్థులు గెలుపొందారు. గుడ్లవల్లేరు మండలంలో ఎన్నికలు జరిగిన 15 ఎంపీటీసీ సెగ్మెంట్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. డోకిపర్రు -1, డోకిపర్రు -2, కవుతరం -1, కవుతరం -2, గుడ్లవల్లేరు -1, గుడ్లవల్లేరు -2, వడ్లమన్నాడు, వెణుతురుమిల్లి, వేమవరం, కూరాడ, శరీదగ్గుమిల్లి, విన్నకోట, అంగలూరు, కల్వపూడి, పెంజెంద్ర ఎంపీటీసీ సెగ్మెంట్లను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. గుడివాడ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తొలిసారిగా జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలన్నీ గెల్చుకోవడం ద్వారా మంత్రి కొడాలి నాని సరికొత్త చరిత్రను సృష్టించారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించే దిశగా వ్యూహాత్మకంగా పావులు కదిపారు. ప్రత్యర్థి పార్టీలను చావుదెబ్బ కొట్టారు. సీఎం జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలను ప్రజలకు వివరించడంలో మంత్రి కొడాలి నాని విజయవంతమయ్యారు. నియోజకవర్గంలోని 27 ఎంపీటీసీ సెగ్మెంట్లో మంత్రి కొడాలి నాని విస్తృతంగా పర్యటించి బహిరంగ సభల ద్వారా ప్రజలను ఆకట్టుకున్నారు. దీంతో జడ్పీ, ఎంపీటీసీ ఎన్నికలు ఏకపక్షంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని అందించినట్టుగా ఎన్నికల ఫలితాలను బట్టి అర్థమవుతోంది. ఏ ఒక్క ఎంపీటీసీ సెగ్మెంట్ లోనూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పోటీ కన్పించలేదు. తొలి రౌండ్ నుండే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఆధిక్యంలో కొనసాగారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలు మాత్రం మంత్రి కొడాలి నానికి మరింత ప్రతిష్ఠను పెంచాయని చెప్పవచ్చు. అయితే మంత్రి కొడాలి నాని మాత్రం సీఎం జగన్మోహనరెడ్డి పాలనకు ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని చెబుతున్నారు.

## హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత మెగా వైద్య శిబిరం








నరసరావుపేట, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: ప్రముఖ చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ శృతి తల్లి కీ.శే శ్రీమతి మనోజ 59వ జయంతిని పురస్కరించుకుని స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థ హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం స్థానిక ప్రకాష్ నగర్ లోని సంస్థ ప్రాంగణంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వంశీ, ఆర్థోపెడిక్ ,డాక్టర్ క్రాంతి, జనరల్ ఫిజీషియన్ ,డాక్టర్ లక్ష్మి, జనరల్ మెడిసిన్ ,డాక్టర్ అజయ్, జనరల్ ఫిజీషియన్,మిస్సెస్ దివ్య, ఆప్తోమెట్రీస్ట్ సుమారు 120 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మరియు ఉచితంగా మందులు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమానికి డి.ఫామ్. గ్రాడ్యుయేట్స్ లతశ్రీ, వాసవి, ప్రదీప్‌బీ శృతి క్లినిక్ సిబ్బంది మరియు హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ సిబ్బంది పాల్గొన్నారు. పేదవారికి ఉచిత వైద్య సేవలతో పాటు ఉచిత మందులు పంపిణీ చేసిన డాక్టర్ శృతి కి సంస్థ డైరెక్టర్ టి. ఆనంద్ బెంజమిన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు.

## క్రీడలు మానసిక ,శారీరక వికాసానికి దోహదం చేస్తాయి: ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయాలు



నరసరావుపేట, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: క్రీడలు మానసిక శారీరిక వికాసానికి దోహదం చేస్తాయి నరసరావుపేట శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఆదివారం నరసరావుపేట పట్టణంలోని సుబ్బరాయ, నారాయణ కళాశాల లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి 6వ సబ్ జూనియర్, జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ మరియు 7వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ షిప్ ఈతల (స్విమ్మింగ్) పోటీలకు.. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు , నరసరావుపేట శాసన సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని.. రెండవ రోజు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి రోజు విజేతలకు బహుమతులను అందజేసారి, పోటీల్లోని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిన క్రీడాకారులు ఓటమిని రేపటి



మెట్టుగా భావించి విజయాల్ని సాధించాలని సూచించారు. క్రీడలు మానసిక , శారీరక వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. పిల్లలు క్రీడల్లో రాణించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. దేశంలో క్రీడలకు ప్రాధాన్యత కొంత తక్కువ ఉన్న తరుణంలో విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల వైపు ఉండాలని అన్నారు. నరసరావుపేట ఎమ్మెల్యే గోపి రెడ్డి శ్రీనివాస రావు మాట్లాడుతూ.. స్విమ్మింగ్ అనేది దేహానికి ఉత్తమమైన వ్యాయామం అని అన్నారు. నరసరావుపేట ప్రాంతంలో మరిన్ని క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రెటరీ సనత్ కుమార్, రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రెటరీ మోహన్ వెంకట్ రామన్, ప్రెసిడెంట్ గోవిందా రాజులు, వైసీపీ నేత కపిల వాయి విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ, జడ్పిటిసీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన పార్టీ అభ్యర్థులకు అభినందనలు తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, సామి నేనిఉదయభాను



జగ్గయ్యపేట, సెప్టెంబర్19 ప్రజాపాలనప్రతినిధి:జగ్గయ్యపేట నియోజకవర్గంలో జడ్పీటీసీ ఎంపీటీసీ అభ్యర్థులుగా వైసిపి అభ్యర్థులుగా పోటీ చేసి గెలు పొందిన వారికి లు స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభానుశుభాకాంక్షలుతెలియజేశారు.ఈసందర్భంగా అయనమాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఎన్ని కుట్రలు చేసిన, వ్యవస్థలను అడ్డుపెట్టుకు ని అప్పటి ఎన్నికల కమీషనర్ అండతో ఎన్ని కుయు క్తులు చేసిన కాస్త ఆలస్యం అయిందేమో గానీ ప్రజా తీర్పు లో మాత్రం ఏమాత్రం మార్పు రాలేదని, చంద్ర బాబు నాయుడు, ఆయన పార్టీ నేతలు ఇప్పటికైనా ప్రజా అమోదానికి గౌరవం ఇచ్చి మాట్లాడుకోవడం తెలుసుకోవాలి అని, సంస్కారం లేకుండా మాట్లాడి నంత మాత్రాన ఓరిగే ప్రయోజనం ఏముందో చెప్పా లని, చివరకు కుప్పంలో,నారావారి పల్లెలో సైతం ఓ డిపోయే పరిస్థితి వచ్చింది అని, చంద్రబాబు నాయు డు సొంత గ్రామ ప్రజలు సైతం నమ్మెపరిస్థితి లేదని, పార్టీ లో సీనియర్ నేతలు సైతం పార్టీ లేదు బొక్క లేదని బహిరంగంగానే ప్రకటించే స్థాయిలో ఉన్నారు అని, వైసీపీ సాధారణ కార్యకర్తను నాయకుల గా తయారు చేసే స్థాయిలో విజయం సాధించడం గ ర్వంగా ఉందని, రాష్ట్రంలో మరియు నియోజకవర్గ స్థాయిలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో వైసీపీ తర పున విజయకేతనం ఎగరవేసిన ప్రతి ఒక్కరికి హృ దయపూర్వక శుభాకాంక్షలని అన్నారు.




## సామినేని సోల్గర్స్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం

పెనుగంచిప్రోలు20సెప్టెంబర్(ప్రజాపాలనప్రతినిధి)అనిగండ్ల పాడు గ్రామం లో పశువుల హాస్పిటల్ వద్ద సామినేని సోల్గర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినా యకుడి మండపం వద్ద తొమ్మిది రోజులు పూజలు అందుకొని భారీ అన్నదానం కార్యక్రమం ని ర్వహించా రు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి .జ్యోతి బ్ర హ్మం మరియు గ్రామ యూత్ లీడర్ బో శెట్టి త్రినాథ్ మరియు సామినేని సోల్జర్స్ యూత్ పాల్గొన్నారు.

## ధృవీకరణ పత్రం అందుకుంటున్న జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి..



కంచికచర్ల సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) జడ్పీటీసీ గా వైసిపి అభ్యర్థి వేల్పుల ప్రశాంతి టిడిపి అభ్య ర్థి గొర్రెపాటి వజ్రమ్మ పై 10788 ఓట్ల భారీ మెజారిటీ తో విజయం సాధించారు. ఈఏడాది ఏప్రిల్ లో జరిగి న పరిషత్ ఎన్నికల్లో కంచికచర్ల మండలం లో మొత్తం 33842 ఓట్లు పోలయ్యాయి. ఆదివారం స్థానిక మా ర్కెట్ యార్డ్ లో ఓట్ల లెక్కింపు నిర్వహించారు. వైసీపీ అభ్యర్థి వేల్పుల ప్రశాంతి కి 21382 పోలవ్వగా, టిడి పి అభ్యర్థి గొర్రెపాటి వజ్రమ్మ కు 10594 ఓట్లు పోల య్యాయి. దీంతో వైసిపి అభ్యర్థి వేల్పుల ప్రశాంతి 10 788 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ ఎన్నికల్లో బిజెపి కి 475, కాంగ్రెస్ పార్టీకి 325 ఓట్లు వచ్చాయి. నోటాకు 573 ఓట్లు పడ్డాయి. 439 ఓట్లు చెల్లించలేదు.గతం లో యుంపిపి.. ఇప్పుడు జడ్పీటిసికంచికచర్ల జడ్పీటీ సీ గా ఎన్నికైన వైసిపి అభ్యర్థి వేల్పుల ప్రశాంతి, 2014 లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో యంపీపీ గా ఎ న్నికయ్యారు. మండలంలోని కీసర గ్రామానికి చెందిన ప్రశాంతి 2014 లో టిడిపి నుండి కీసర యంపిటీసీ గా విజయం సాధించి కంచికచర్ల యంపిపిగా ఎన్నిక య్యారు. అనంతరం 2019 లో జరిగిన సార్వ త్రిక ఎన్నికలకు ముందు టిడిపి నాయకులతో వచ్చిన వి భేదాలతో పార్టీని వీడి వైసీపీ లోకి చేరారు. ప్రస్తుతం కంచికచర్ల జడ్పీటీసీ యస్సీ మహిళకు రిజర్వ్ కావ టంతో పార్టీ అధిష్టానం వైసిపి అభ్యర్థిగా వేల్పుల ప్ర శాంతి ని ఎంపిక చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ లో పరి షత్ ఎన్నికలు జరిగాయి. ఆదివారం జరిగిన ఓట్ల లె క్కింపు లో వేల్పుల ప్రశాంతి జడ్పీటీసీ గా విజయం సాధించింది.

# ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించిన రూరల్ ఎస్పీ విశాల్ గున్ని







గుంటూరు, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: గుంటూరు రూరల్ జిల్లా పరిధిలో లిఎంపీటీసీ మరియు జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తును పరిశీలించిలి,ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని రూరల్ జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించిన లిరూరల్ ఎస్పీ విశాల్ గున్ని ఐపీఎస్ .దీనిలో భాగముగా ఎస్పీ లినాదెండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గణపవరం,%జ=% ఇంజినీరింగ్ కాలేజి,నరసరావుపేట పట్టణములోని %బాచీ% కాలేజి మరియు సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నలంద ఇంజినీరింగ్ కాలేజీలలో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రాలను పరిశీలించి,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులను ఆదేశించడం జరిగినది.ఈ సందర్భముగా ఎస్పీ మాట్లాడుతూ రూరల్ జిల్లా పరిధిలో 10 లోకేషన్లలో లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని, లిప్రతి లొకేషన్ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లులి చేసి,డిఎస్పీ నుండి అదనపు ఎస్పీ స్థాయి అధికారిని పర్యావేక్షకుడుగా నియమించడం జరిగినదని తెలిపారు. మూడంచెల బందోబస్తులో భాగముగా లెక్కింపు కేంద్రాల వద్ద,లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాల్లో మరియు లెక్కింపు కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో సిబ్బందిని నియమించడం జరిగినదని,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై/సిఐ స్థాయి అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యావేక్షిస్తుంటారని తెలిపారు.? లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో,నిష్పక్షపాతముగా జరగడానికి తగిన భద్రత ఏర్పాట్లు చేశామని తెలిపారు.?లెక్కింపునకు రెండు రోజుల ముందు నుంచే ఆయా గ్రామాల్లో సమస్యలు సృష్టించే వారిపై,రౌడి షీటర్లపై, పాత నేరస్తులపై నిఘా పెట్టడం జరిగినదని,గ్రామ స్థాయిలో ఎస్సై స్థాయి అధికారి నేతృత్వములో స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ మరియు ఫూట్ మార్చ్ నిర్వహించడం జరిగినదని తెలిపారు. అదే విధముగా రూరల్ జిల్లా పరిధిలో లెక్కింపు ప్రక్రియ అనంతరం ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీలు,మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుటకు, బాణసంచా కాల్చడం వంటి వాటికి పోలీస్ వారి తరవునుండి ఎటువంటి అనుమతులు లేవు.? ఈ ఆదేశాలను ఎవరు అతిక్రమించిన వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నాను అని తెలిపారు.అదే విధముగా లెక్కింపు ప్రక్రియ అనంతరం రాబోయే రెండు రోజులు కూడా మరింత అప్రమత్తంగా ఉంటూ, ఆయా సమస్యాత్మక గ్రామాల్లో ఎస్సై/సిఐ స్థాయి అధికారులు బందోబస్తు నిర్వహిస్తారని తెలిపారు.ఎవరైనా అల్లర్లు,గొడవలు సృష్టించడం మరియు శాంతి భద్రతలకు భంగం కలిగించే విధముగా ప్రవర్తిస్తే అట్టివారిపై కేసులు నమోదు చేసి,కఠిన చర్యకు తీసుకుంటామని తెలిపారు. %వఎ% 144 మరియు 30 పోలీస్ యాక్ట్ కూడా అమలులో ఉన్నాయి కావున ప్రజలందరూ వీటిని గుర్తెరిగి నడచుకోవాలని తెలిపారు. మా అధికారులు మరియు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ,లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగే విధముగా విధులు నిర్వర్తిస్తున్నారని,ప్రజలు కూడా తమ సహకారాన్ని పోలీస్ వారికి అందించాలని తెలిపారు. ఉ రేగింపులు,విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం,బాణసంచా కాల్చడం వంటి వాటికి రూరల్ జిల్లా పోలీస్ వారి తరపు నుండి ఎటువంటి అనుమతులు లేవని,మరొక్కసారి హెచ్చరిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.





## పది వేల ఓట్లకు పైగా మెజార్టీతో తిరుమలాదేవి ఘనవిజయం: 9276 ఓట్ల భారీ మెజారిటీతో పద్మిని అఖండ విజయం



చీరాల(ఒంగోలు), సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: వేటపాలెం జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యురాలిగా వైసిపి అభ్యర్థి బండ్ల.తిరుమలాదేవి, తన సమీప తెలుగుదేశం ప్రత్యర్థి బట్టా అనంతలక్ష్మి పై 10226 ఓట్ల భారీ మెజారిటీతో అఖండ విజయం సాధించారు. పోలైన మొత్తం 18004 ఓట్లలో 279 చెల్లలేదు. మిగిలిన 17725 ఓట్లలో తిరుమలాదేవికి 13881 ఓట్లు లభించాయి. అనంతలక్ష్మికి 3615ఓట్లు మాత్రమే పడగా, పోటీలో ఉన్న ముగ్గురు స్వతంత్ర అభ్యర్థుల్లో ఒకరికి 129, ఇంకొకరికి 56, మరొకరికి 44 ఓట్లు పోలయ్యాయి. ఆదివారం సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఓట్ల లెక్కింపు అనంతరం తిరుమలాదేవిని విజేతగా ప్రకటించి, అధికారులు ఎన్నికల ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.చీరాల జడ్పీటీసీగా వైసిపి అభ్యర్థి ఆకురాతి పద్మిని, తన సమీప తెలుగుదేశం ప్రత్యర్థి బిట్రా సుజాతపై 9276 ఓట్ల భారీ మెజారిటీతో అఖండ విజయం సాధించారు. పోలైన మొత్తం 26221 ఓట్లలో, పద్మినికి 16651, సుజాతకు 7375, పోటీలో ఉన్న ఇరువురు స్వతంత్ర అభ్యర్థుల్లో ఒకరికి 521, మరొకరికి 102, నోటాకు 889 ఓట్లు పడగా, 683 ఓట్లను చెల్లనివిగా ప్రకటించారు. ఓట్ల లెక్కింపు అనంతరం, అధికారులు పద్మినిని విజేతగా ప్రకటించి, ఎన్నికల ధ్రువీకరణ పత్రాన్ని కూడా అందజేశారు.చీరాల, వేటపాలెం జెడ్పీటీసీలుగా నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ నిలబెట్టిన పార్టీ అభ్యర్థులు ఆకురాతి పద్మిని, బండ్ల తిరుమలదేవి ఘన విజయం సాధించారు. తమ ప్రత్యర్థులపై భారీ మెజారిటీతో వారిద్దరూ గెలుపొందారు. వీరిద్దరి గెలుపుతో ఆమంచి క్యాంపోో నంబరాలు అంబరాన్నిఅంటుతున్నాయి.

# అప్రజాస్వామికంగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు: జీవి ఆంజనేయులు




నరసరావుపేట, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు అప్రజాస్వామికంగా పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార పార్టీ అక్రమాలతో జరిపిన ఎన్నికలని ఇవి ముమ్మాటికీ ప్రజాస్వామ్యయుతంగా జరిగిన ఎన్నికలు కాదని కేవలం వైసిపి సెలక్షన్స్ అని నరసరావుపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు జీవి ఆంజనేయులు ఎద్దేవా చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్య విలువల తో జరగాల్సి న ఎన్నికలలో జగన్ రెడ్డి, వైసీపీ నేతలు అధికార అహంతో పోలీసుల ను అడ్డుపెట్టుకొని అక్రమంగా జరిపారని అందుకు టిడిపి స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించడం జరిగిందన్నారు. జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సుమారు 70 శాతం ప్రజలు వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకో లేదని, 30 శాతం కూడా ఏకపక్షంగా దౌర్జన్యంగా పోలింగ్ ప్రక్రియ పూర్తిచేసుకుని నాడు భారీ మెజారిటీలాంటూ గప్పాలు కొట్టుకోవటం వైసీపీకే తగ్గిందన్నారు. అధికారం ఉందని అడ్డదారిలో గెలిచేందుకు అధికార పార్టీ చేసిన అరాచకాలను వ్యతిరేకిస్తూ ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలను టిడిపి బహిష్కరించడం జరిగిందన్నారు. టీడీపీ అభ్యర్థుల బెదిరించడం, అక్రమ కేసులు, అరెస్టులు, కిడ్నాప్లు, హత్యలు ,ఆత్మహత్యలు, అక్రమాలు, టిడిపికి ఓటు వేస్తే పథకాలు పీకే ఇస్తామని బెదిరింపులు, టిడిపి గెలిచిన చోట దౌర్జన్యంగా రీకౌంటింగ్ లు అధికార దుర్వినియోగం, పోలీసుల వేధింపులు ఇలా వైసిపి అనేక అక్రమాలకు పాల్పడడం వల్ల ఎన్నికలకు ప్రజల తరఫునుండి బహిష్కరించాలని, ఎందుకు ప్రజలు ఏకీభవిస్తూ అధికశాతం మెజారిటీ ప్రజలు అరాచక ప్రభుత్వ విధానాన్ని తిరస్కరించారాన్నారు. అక్రమాలతో జరిగిన ఎన్నికల్లో వైసీపీ విజయం అనైతికమని, మెజారిటీ ప్రజలు మీ పాలనను తిరస్కరిస్తూ నైతిక విలువలకే ఆమోదం తెలపడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికలు జరిపి దమ్ము జగన్ రెడ్డికి ఉంటే ప్రభుత్వాన్ని రద్దు చేసి ఎన్నికలకు సిద్ధమైతే ప్రజలు సరైన తీపి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అధికార బలంతో పోలీసులను అడ్డుపెట్టుకొని జరుపుకున్న స్థానిక సంస్థల ఎన్నికలను ముమ్మాటికి ఎన్నికలు కావాలని, టిడిపి క్యాడర్ ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిపిన టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని జీవీ ఆంజనేయులు అన్నారు.

గెలిచిన టిడిపి అభ్యర్థులకు అభినందనలు..

అధికార పార్టీ అక్రమాలను అధికార దుర్వినియోగాలను అరికట్టడంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ పూర్తిగా విఫలమైన తీరును నిరసిస్తూ టిడిపి స్థానిక సంస్థల ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలను బహిష్కరించింది. అభ్యర్థులు పోటీ నుండి తప్పకున్నా తెలుగుదేశం పార్టీపై ఎంతో మమకారం తో సైకిల్ గుర్తు పై ఓటు వేసిన వారందరికీ జీవి ఆంజనేయులు ధన్యవాదాలు తెలిపారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

## పుట్టపర్తిలో 6 జెడ్పీ స్థానాలు వైఎస్సార్‌సీపీ వశం

**తిరుగులేని ఆధిక్యంతో దూసుకెళ్లిన ఫ్యాన్**
**సీఎం జగన్ సంక్షేమ పాలనకు**
**పట్టం కట్టారని నాయకుల ప్రకటన**



అనంతపురం, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా పరిషత్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయం సాధించింది. అనంతపురం జిల్లా మొత్తం వార్ వన్ సైడ్‌గా మారింది. ఇక పుట్టపర్తి నియోజకవర్గంలో ఆరు జెడ్పీటీసీ స్థానాలను అధికార పార్టీ సొంతం చేసుకుంది. నియోజకవర్గంలోని పుట్టపర్తి, ఆమడగూరు, ఓబులదేవచెరువు, కొత్తచెరువు, నల్లమాడ, బుక్కపట్నం జెడ్పీటీసీ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించింది. ఈ విజయంతో వైఎస్సార్‌సీపీ అభిమానులు, కార్యకర్తలు సంబరాలు చేసుకన్నారు. సీఎం జగన్ సంక్షేమ పాలనను చూసి ప్రజలు భారీగా ఓట్లేశారని పేర్కొన్నారు. ప్రజారంజక పాలనకు మరోసారి ప్రజలు అఖండ విజయం అందించారని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఇక ఎంపీటీసీ ఎన్నికల్లోనూ అత్యధిక స్థానాలు వైఎస్సార్‌సీపీ సొంతం చేసుకుంది.

# జగన్ కున్న ప్రజాదరణకు ఉదాహరణ

**చీరాల నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్, మాజీఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్**

**బహిష్కరణ కు నూతన భాష్యం చెప్పిన టీడీపీ అధినేత చంద్రబాబు**

**చీరాలలోను టీడీపీవారు పోటీచేశారు,ఏజెంట్ లను కూడా పెట్టారు**

**రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ ఇదేపంథా అనుసరించి,బహిష్కరణకు నూతన భాష్యం చెప్పారు**

**ఆమంచి ఇలాఖా లో విజయబావుటా ఎగురవేసిన మహిళలు**





చీరాల(ఒంగోలు) సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఎంపిటిసి మరియు జడ్పిటిసి ఓట్ల లెక్కింపులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లిన్ స్వీప్ చేయటం సంతోషకరంగా ఉందని, చీరాల నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆనందం వ్యక్తం చేశారు. తొలుత భారీ మెజారిటీ తో అఖండ విజయం సాధించిన చీరాల, వేటపాలెం మండలాల జెడ్పీటీసీ అభ్యర్థినులు ఆకురాతి పద్మిని, బండ్ల తిరుమలాదేవిలకు, శుభాకాంక్షలు తెలియచేసి అభినందించారు. విజేత లుగా విజయం సాధించిన జెడ్పీటీసీ అభ్యర్థినులు,తమ గెలుపు కు సంపూర్ణ సహకారం అందించి, తాము గెలిచేందుకు కృషి చేసిన ఆమంచికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమంచి మాట్లాడుతూ,ఎన్నికలు బహిష్కరించాం అని చెప్పి కూడా, టీడీపీ అభ్యర్థులను ఎంపిక చేసి, వారికి బి-ఫారాలు ఇచ్చి, వారిచే నామినేషన్లు వేయించి,ఎలక్షన్ రోజున బూత్ లలో ఏజెంట్ లను కూడా పెట్టి, ఈ రోజున మాత్రం ఎన్నికలనుబహిష్కరించామని, తెలుగుదేశం పార్టీఅధినేత చంద్రబాబు చెప్పటం విడ్డూరంగాను, హాస్యాస్పదంగాను ఉందని, ఆమంచి టీడీపీవైఖరిని ఎద్దేవాచేశారు. ఈ సందర్భంగా చీరాల నియోజకవర్గపరిధిలోని రెండు జడ్పిటీసీ స్థానాలకు గాను రెండింటిలోను, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నులను అఖండ మెజారిటీతో గెలిపించినందుకు చీరాల నియోజకవర్గ ప్రజలకు ఆమంచి కృతజ్ఞతలు తెలియజేసారు.- చీరాల నియోజకవర్గములోని 2 రెండు జడ్పిటీసీ స్థానాలను వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు, చీరాల నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ సారధ్యంలో, చీరాల నియోజకవర్గపరిధిలో ఉన్న రెండు మండలాలైన చీరాల, వేటపాలెం మండలాల జడ్పీటీసీ స్థానాలను ఆకురాతిపద్మిని(9276 ఓట్ల మెజారిటీ), బండ్ల తిరుమలదేవి లు (10,266 ఓట్ల మెజారిటీ) తో విజయ బావుటా ఎగురవేశారు. లెక్కింపు అనంతరము గెలుపొందిన అభ్యర్థులతో నియోజకవర్గములోని వైస్సార్సీపీ నాయకులు వందిళ్లపల్లిలోని ఆమంచి నివాసానికి చేరుకున్నారు ,గెలుపొందిన అభ్యర్థినులకు ఆమంచి అభినందనలు తెలియచేసారు. జడ్పీటీసీ లతోపాటు ఏఎంసీ చైర్మన్ మార్పు గ్రెగొరీ, డైరెక్టర్లు ఎల్.ఐ.సి. సుబ్బారావు, షేక్ సత్తార్, వైస్సార్సీపీ చీరాల రూరల్ కన్వీనర్ మేడిబోయిన బలరాం రెడ్డి, కౌన్సిలర్లు సల్లూరి సత్యానందం, దాసరి శ్రీనివాసులు, పాపిశెట్టి సురేష్ నాయుడు, ఉప్పులూరి విజయ్‌భాస్కర్ రెడ్డి, షేక్ రెహమాన్, యాతం సునీల్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోదడుగు రమేష్ బాబు, ప్రముఖ న్యాయవాది కర్నేటి రవి, పులి.శంకర్, బక్కా శివ ప్రసాద్ రెడ్డి, గలాభా బాబు, తిరుమలశెట్టి సుధాకర్, వీరమళ్ళ కోటేశ్వరరావు, వైస్సార్సీపీ యూత్ యాతం మేరీబాబు, బొల్లాపల్లి బెంజిమెన్, షేక్ షబ్బీర్, చదలవాడ మాధవ రావు, షేక్ బాబు, అనీఫ్, నందం శ్రీను, తమ్మన పవన్, చెంబేటి చంద్ర, పండ్లూరి శరత్, మద్దాలి ఇజ్రాయిల్, అక్కల నాగార్జున రెడ్డి, యర్రా శంకర్ పాల్గొన్నారు.

# ఏపీ ప్రాజెక్టులకు ఆర్థిక సాయం బంద్!

అమరావతి, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నిధులతో నడిచే ప్రాజెక్టులకు ఇక ఆర్థిక సాయం బంద్ కానుంది. ఈ ప్రాజెక్టుల కింద విడుదల చేసిన రూ.960 కోట్లకు లెక్కలు చెప్పాలని డిపార్ట్‌మెంట్ ఎకానమిక్ అఫైర్స్ నుంచి ఆదేశాలు వచ్చాయి. అయితే డిపార్ట్మెంట్ ఎకానమిక్ అఫైర్స్ రాసిన లేఖపై కేంద్ర ఆర్థిక శాఖ తీవ్రంగా స్పందించింది. గత వారం కేంద్ర ఆర్థిక శాఖ నుంచి ఏపీ ప్రభుత్వానికి ఘాటు లేఖ వచ్చింది. ఈ ప్రాజెక్టుల ద్వారా వస్తున్న నిధులను వేరే పథకాలకు మళ్లించడంపై కేంద్ర ఆర్థిక శాఖ అభ్యంతరం వ్యక్తం చేసింది. రూ. 960కోట్లకు లెక్కలు చెప్పకపోతే భవిష్యత్తులో నిధులు విడుదల చేయబోమని అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు స్పష్టం చేశాయి. ఈ ప్రాజెక్టుల కింద చేపట్టిన పనులకు తమకు బిల్లులు ఇవ్వడం లేదని అంతర్జాతీయ ఆర్థిక సంస్థలకు కాంట్రాక్టర్లు ఫిర్యాదు చేశారు. కాంట్రాక్టర్ల ఫిర్యాదుతో అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు తీవ్రంగా స్పందించాయి. దీంతో కేంద్ర ప్రభుత్వానికి ఆర్థిక సంస్థలు లేఖ రాశాయి. ఈ పరిస్థితి తీవ్రతను గమనించిన కేంద్ర ఆర్థిక శాఖ తమకు వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని




ఏపీ ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు లేఖ రాశారు.

# తల్లి పాల అమృతం

తల్లి పాలు బిడ్డకు అమృతసమానం! కొవిడ్ కాలం పాలిచ్చే తల్లుల్లో లెక్కలేనన్ని భయాలు, అనుమానాలకు తెరలేపింది! బిడ్డకు వెలకట్టలేని పోషకాలను అందించే తల్లిపాల చుట్టూ బోలెడన్ని అపోహలు అలుముకున్నాయి! తల్లీబిడ్డల బంధాన్ని దృఢం చేసే చనుపాలు పట్టించే పద్ధతులు, నిల్వ చేసే విధానాల గురించి వైద్యుల వివరణ ఇది! కొవిడ్ కాలం కొనసాగుతోంది. కొత్తగా తల్లయిన మహిళల్లో ఆఫీసులకు వెళ్లే ఉద్యోగినులు ఉంటారు. ఇంటిపట్టునే వర్క్ ఫ్రం హోం చేస్తున్నవాళ్లూ ఉంటారు. ఓ పక్క ఆఫీసు పని, మరో పక్క ఇంటి పని, ఇంకో పక్క బిడ్డ పోషణ. గంట గంటకూ బిడ్డ పాల కోసం ఏడుస్తూ ఉంటే వాడి ఆకలి తీర్చేదెలా? అసలు తానిచ్చే పాలు బిడ్డకు సరిపోతున్నాయా? రోజులో ఎన్ని సార్లు పాలివ్వాలి? ఇలాంటి సందేహాలతో కొత్తగా తల్లయిన మహిళలు అయోమయానికి గురవుతూ ఉంటారు. మరీ ముఖ్యంగా కొవిడ్ సోకిన మహిళల్లో పాల ద్వారా బిడ్డకు ఇన్‌ఫెక్షన్ సోకుతుందేమోననే భయాలు ఎక్కువ. గర్భిణులు, పాలిచ్చే తల్లులకు కూడా వ్యాక్సిన్ అనుమతి లభించినా, బిడ్డకు పాలిస్తున్నంత కాలం వ్యాక్సిన్‌కు దూరంగా ఉండడమే మేలనే ఆలోచనతో ఉంటున్నారు. నిజానికి గర్భిణిగా ఉన్న సమయంలో వ్యాక్సిన్ తీసుకోగలిగితే, ప్రసవ సమయానికి కొవిడ్ సోకే పరిస్థితి తప్పుతుంది. కొవిడ్ ఇన్‌ఫెక్షన్ సోకడం మూలంగా శరీరంలో తయారయ్యే యాంటీబాడీల కంటే వ్యాక్సిన్‌తో తయారయ్యే యాంటీబాడీల మోతాదు ఎక్కువ. గర్భిణులు వ్యాక్సిన్ తీసుకున్నప్పుడు, ప్లాసెంటా ద్వారా గర్భంలోని బిడ్డకు ఇవి చేరుకుంటాయి. పాలిచ్చే తల్లుల్లో చనుపాల ద్వారా ఇవి బిడ్డకు అందుతాయి. కాబట్టి గర్భిణులు, పాలిచ్చే తల్లులూ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలి.

**బిడ్డ పదే పదే ఏడుస్తుంటే?**

పుట్టినప్పుడు బిడ్డ జీర్ణాశయం గోలీ అంత చిన్న పరిమాణంలో ఉంటుంది. వారానికి రేగు పండంత, 20 రోజులకు నిమ్మ పండు పరిమాణానికి సాగుతుంది. కాబట్టే పుట్టిన వెంటనే ఉత్పత్తయ్యే 5 నుంచి 7 మిల్లీలీటర్ల చనుపాలు బిడ్డ ఆకలిని తీర్చగలుగుతాయి. బిడ్డ పెరిగే వయసుతో పాటు ఆకలి పెరుగుతూ ఉంటుంది. దానికి తగ్గట్టే తల్లుల్లో పాల పరిమాణం కూడా పెరుగుతూ ఉంటుంది. రోజుల వయసు బిడ్డకు చిన్న జీర్ణాశయం ఉంటుంది. కాబట్టి తాగిన కొద్దీ పాలు త్వరత్వరగా జీర్ణమైపోతూ బిడ్డ గంట గంటకూ ఏడుస్తూ ఉంటుంది. అలాంటప్పుడు తల్లులు బిడ్డకు పాలు సరిపోవడంలేదేమో అని అనుకుంటూ ఉంటారు. నిజానికి బిడ్డ పొట్ట పరిమాణాన్ని బట్టి తల్లులు అవసరాన్ని బట్టి పలుమార్లు పాలు పట్టిస్తూ ఉండాలి. బిడ్డ ఆకలికి తగినట్టు తల్లుల్లో పాల ఉత్పత్తి సహజసిద్ధంగానే పెరుగుతూ ఉంటుంది. పుట్టిన తొలినాళ్లలో బిడ్డకు ఎలాంటి పోషకాలు అవసరమో అవే తల్లి పాలలో తయారవుతాయి. పెరిగే క్రమంలో నెలలవారీగా బిడ్డకు అవసరమైన పోషకాలకు తగ్గట్టుగా తల్లి పాలల్లో మార్పులు చోటు చేసుకుంటూ ఉంటాయి. అలాగే పాలివ్వడం ద్వారా పాల ఉత్పత్తి కూడా పెరుగుతూ ఉంటుంది. పాలివ్వడం వల్ల తల్లులకూ ఆరోగ్యపరంగా లాభాలుంటాయి. శరీరంలోని కొవ్వు



కరిగి గర్భంతో పెరిగిన బరువు తగ్గి, చక్కటి శరీరాకృతి దక్కుతుంది. పాలిచ్చే తల్లుల్లో రొమ్ము కేన్సర్, ఒవేరియన్ కేన్సర్ ప్రమాదం తగ్గుతుంది.

**తల్లి పాలు లోపిస్తే...**

తల్లి పాలు లోపించిన పిల్లలు భవిష్యత్తులో శ్వాసకోశ సమస్యలు, అలర్జీలు, డయేరియా మొదలైన ఆరోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉంటుంది. కాబట్టే పాలివ్వలేనంత తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కలిగిన తల్లులు మినహా ప్రతి మహిళా ప్రసవించిన వెంటనే బిడ్డకు పాలివ్వడం ఎంతో అవసరం. సిజేరియన్ ఆపరేషన్ అయిన తల్లులు సైతం సర్జరీ ముగిసిన అరగంట లోపే బిడ్డకు పాలివ్వవలసి ఉంటుంది.

**తొలి పదిహేను రోజులు కీలకం!**

చనుపాలతో తల్లీబిడ్డల అనుబంధం బలపడుతుంది. అయితే పసికందులకు పాలు తాగే పద్ధతిని తల్లులే నేర్పించాలి. చనుమొనల చుట్టూ ఉండే ఏరియోలా అనే నల్లని ప్రదేశం చుట్టూ బిడ్డ పెదవులు చుట్టుకునేలా బిడ్డకు పాలు తాగడం అలవాటు చేయాలి. ఆ పద్ధతిలోనే బిడ్డ నోట్లోకి పాలు చక్కగా చేరుకుంటాయి. బిడ్డ కూడా సరిపడా శక్తితో పాలను పీల్చుకోగలుగుతాడు. ఇలాంటి సక్కింగ్ రిఫ్లెక్స్ సక్రమంగా ఏర్పడితే తల్లి శరీరంలో ప్రొలాక్టిన్ అనే పాల తయారీకి తోడ్పడే హార్మోన్ సరిపడా ఉత్పత్తి అవుతూ ఉంటుంది. రొమ్ముల్లో ఉన్న పాలన్నిటినీ బిడ్డ తాగినకొద్దీ తిరిగి శరీరం తెలివిగా బిడ్డ ఆకలికి సరిపడా పాలను వెంటనే తయారుచేయడం మొదలుపెడుతుంది. కాబట్టి బిడ్డకు అసంపూర్తిగా కాకుండా ఒక వైపు 15 - 20 నిమిషాలు, రెండో వైపు 15 - 20 నిమిషాలు మార్చి మార్చి పాలు పట్టించాలి.

**రొమ్ముల్లో సలపరం, ఇన్‌ఫెక్షన్!**

కొంతమంది మహిళలకు పాలిచ్చే పద్ధతి గురించి అవగాహన ఉండదు. చనుమొనలనే పీల్చుకునేలా పిల్లలకు అలవాటు చేయడం వల్ల చనుమొనలు చిట్లి నొప్పి మొదలవుతుంది. దాంతో ఆ వైపు పాలివ్వడం మానేస్తారు. దాంతో రొమ్ముల్లో పాలు నిండుకుని, గడ్డకట్టి ఇన్‌ఫెక్షన్లు మొదలవుతాయి. ఇలా జరగకుండా ప్రారంభంలోనే నిప్ కేర్ ఆయింట్‌మెంట్లు, నిపుల్ షీల్డ్ వాడాలి. మరికొంతమంది మహిళల్లో పాల ఉత్పత్తి ఎక్కువగా ఉండి, పిల్లలు తాగినా రొమ్ములు నిండుకుంటూనే ఉంటాయి. ఇలాంటివాళ్లు అదనపు పాలను పిండేయాలి. ఐదారుగంటలు పాలు రొమ్ముల్లో నిల్వ ఉండిపోతే ఇన్‌ఫెక్షన్ మొదలవుతుంది. అయితే పిండిన పాలు వృథా కాకుండా మిల్క్ బ్యాంకుకు దానం చేయవచ్చు. ఒకవేళ రొమ్ముల్లో పాల గడ్డలు ఏర్పడితే ప్రారంభంలో పాలను బ్రెస్ట్ పంప్‌తో పిండేసి, వేడి కాపడం పెట్టడం ద్వారా, ఇన్‌ఫెక్షన్ తీవ్రంగా ఉంటే మందులతో సమస్యను అదుపులోకి తీసుకురావచ్చు.

**మిల్క్ బ్యాంకులకు దానం చేయవచ్చు**

పీడియాట్రిక్ స్పెషాలిటీ కలిగిన హైదరాబాద్‌లోని నీలోఫర్, ఫెర్నాండెజ్, రెయిన్‌బో ఆస్పత్రుల్లో మిల్క్ బ్యాంకులు ఉన్నాయి. ఈ పాలు నెలలు నిండకుండా పుట్టి ఎన్‌ఐసియులో ఉన్న పిల్లలకు ఉపయోగిస్తారు. కాబట్టి పాల ఉత్పత్తి ఎక్కువగా ఉన్న తల్లులు పాలను సేకరించి, నాలుగు గంటల్లోగా బ్యాంకులకు అందించవచ్చు. తల్లిపాలలోని పోషకాలకు ప్రత్యామ్నాయం లేదు. ఫార్ములా పాలల్లో ప్రొటీన్లే తప్ప తల్లి పాలలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, ఇమ్యూనిటీని పెంచే సుగుణాలు ఉండవు.

**పాలు సరిపోతున్నాయా?**

పిల్లలకు రోజులో 8 నుంచి 12 సార్లు ప్రతి రెండు నుంచి మూడు గంటలకోసారి పాలు ఇస్తూ ఉండాలి. పిల్లలు రోజు మొత్తంలో 6 నుంచి 8 సార్లు పారదర్శకమైన మూత్రవిసర్జన చేస్తూ, నాలుగైదు సార్లు మలవిసర్జన చేస్తుంటే, బిడ్డకు పాలు సరిపోతున్నాయని అర్థం. అలాగే సరిపడా పాలు అందే పిల్లలు వయసుతో పాటు బరువు పెరుగుతూ, చలాకీగా కనిపిస్తారు. ఇలా కాకుండా పిల్లలు పసుపు రంగుతో చిక్కని మూత్రం తక్కువసార్లు విసర్జిస్తున్నా, రోజులో ఎక్కువ సమయం ఏడుస్తున్నా, బరువు పెరగకపోతున్నా పాలు సరిపోవడం లేదని తల్లులు గ్రహించాలి. ఇలాంటప్పుడు వైద్యులు సూచించే మిల్క్ ఫార్ములాలు వాడుకోవాలి.

**పాలను ఇలా నిల్వ చేసుకోవచ్చు**

ఉద్యోగినులు, వర్క్ ఫ్రం హోంలో ఉన్న మహిళలు బిడ్డ పాల గురించి చింతించవలసిన అవసరం లేదు. తల్లి పాలు గది ఉష్ణోగ్రతలో నాలుగు గంటలు, ఫ్రిజ్‌లోని చిల్లర్ కంపార్ట్‌మెంట్‌లో నాలుగు రోజుల పాటు, డీప్ ఫ్రీజర్‌లో ఆరు నెలల పాటు సురక్షితంగా ఉంటాయి. కాబట్టి అవసరానికి సరిపడా పాలను బ్రెస్ట్ పంప్‌తో సేకరించి, బ్రెస్ట్ మిల్క్ నిల్వ చేసే బ్యాగుల్లో నింపి నిల్వ చేసుకోవచ్చు. సురక్షితమైన ప్లాస్టిక్ లేదా గాజు కంటెయినర్లు కూడా ఉంటాయి. 30 మిల్లీలీటర్లు, 60 మిల్లీలీటర్ల బ్యాగుల్లో పాలను నిల్వ చేసుకుంటే అవసరానికి సరిపడా పాలనే ఉపయోగించుకునే వీలుంటుంది. ఫ్రీజర్‌లో నిల్వ చేసిన గడ్డకట్టిన పాలను వాడుకునే ముందు, ఒక రోజు పాటు చిల్లర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి, తర్వాత బయటకు తీసి గది ఉష్ణోగ్రతకు చేరుకునేవరకూ వెచ్చని నీళ్ల నింపిన గిన్నెలో ఉంచి వాడుకోవాలి. అంతేతప్ప మైక్రోవేవ్‌లో వేడి చేయడం లాంటివి చేయకూడదు.

**కొవిడ్ సోకిన తల్లులైతే?**

గర్భిణులూ, పాలిచ్చే తల్లులూ కొవిడ్ ఇన్‌ఫెక్షన్‌కు మినహాయింపు కాదు. అయితే కొవిడ్ సోకినంత మాత్రాన బిడ్డకు పాలివ్వకూడదనే నియమం లేదు. వెంటిలేటర్ మీద ఉన్న తల్లులు మినహా కొవిడ్ సోకిన తల్లులందరూ బిడ్డకు పాలివ్వవచ్చు. కొవిడ్ లక్షణాలు తగ్గిపోయి, కోలుకుంటున్న తల్లులందరూ బిడ్డలకు నిక్షేపంగా పాలివ్వవచ్చు. అయితే పాలిచ్చే సమయంలో తల్లులు మూడు పొరల మాస్క్ లేదా ఎన్95 మాస్క్ ధరించాలి. చేతులను 60% ఆల్కహాల్ కలిగిన శానిటైజర్‌తో శుభ్రం చేసుకోవాలి. ప్రసవం అయిన రెండు రోజుల లోపు ఉత్పత్తయ్యే ముర్రుపాలలో బిడ్డకు పరిపూర్ణ ఆరోగ్య రక్షణ కల్పించే యాంటీవైరల్, యాంటీ బ్యాక్టీరియల్, లైసోజైమ్స్, ఇంటర్‌ఫెరాన్స్ మొదలైన పోషకాలు ఉంటాయి. ఇవన్నీ బిడ్డలో సహజసిద్ధమైన వ్యాధినిరోధకశక్తిని పెంచేవే. కాబట్టే కొలస్ట్రమ్ కలిగి ఉండే తల్లి తొలి పాలను 'లిక్విడ్ గోల్డ్' అంటూ ఉంటారు. ఈ పాలు బిడ్డకు వ్యాక్సిన్‌తో సమానం. కాబట్టి తల్లి పాలకు బిడ్డను దూరం చేయకూడదు.

**ఫీడింగ్ ఆన్ డిమాండ్!**

పుట్టిన రెండు రోజులు: 5 - 7 మిల్లీలీటర్లు

వారం రోజులు: 20 - 25 మిల్లీలీటర్లు

వారం దాటితే: 40 - 65 మిల్లీలీటర్లు

నెల నిండితే: 80 - 150 మిల్లీలీటర్లు

పిల్లలు ఏడ్చిన ప్రతిసారీ పాలు పట్టించడం అవసరం. పాల అవసరం పిల్లల శరీర బరువు మీద కూడా ఆధారపడి ఉంటుంది. 3 కిలోల బరువున్న వారం రోజుల బిడ్డ రోజు మొత్తంలో 500 మిల్లీలీటర్ల పాలు తాగుతాడు. బిడ్డకు ఆరు నెలల వయసొచ్చే వరకూ తల్లి పాలే సరిపోతాయి. అదనపు ఆహారం అవసరం లేదు.

## సిరిధాన్యాలతో మధుమేహానికి చెక్

### క్రమం తప్పకుండా తింటే రోగం రివర్స్

### ఉడికించినా గ్లైసీమిక్ ఇండెక్స్ పెరగదు



వరి అన్నానికి బదులు సిరిధాన్యాలను(మిల్లెట్స్) ఆహారంగా తీసుకోవడం వల్ల టైప్-2 మధుమేహం వచ్చే అవకాశాలు బాగా తగ్గిపోతాయని, రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని తాజా అధ్యయనంలో తేలింది. మధుమేహ వ్యాధిగ్రస్థులు, వ్యాధి అంచున ఉన్న వాళ్లు, రాకుండా జాగ్రత్త పడాలనుకున్న వాళ్లు సిరిధాన్యాల భోజనంపై దృష్టి సారించాలని ఈ అధ్యయనం సూచిస్తోంది. హైదరాబాద్‌లోని ఇక్రిశాట్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్, బ్రిటన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్ ఈ అధ్యయనంలో పాల్గొన్నాయి. 11 దేశాల్లో అధ్యయనం చేశారు. ఫ్రాంటియర్స్ ఇన్ న్యూట్రిషన్ పేరుతో అధ్యయన పత్రాన్ని ప్రచురించారు. ప్రతీ రోజూ ఆహారంగా సిరిధాన్యాలను తీసుకున్న మధుమేహ రోగులకు రక్తంలో చక్కెర స్థాయిలు 12-17 శాతం, ప్రీ-డయాబెటిస్ వారికి 17 శాతం మేర తగ్గినట్లు అధ్యయనంలో తేలింది. సిరిధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల మధుమేహ రోగులు ప్రీ-డయాబెటిక్ స్థాయికి, ప్రీ-డయాబెటిక్ స్థాయిలో ఉన్న వారు సాధారణ వ్యక్తుల స్థాయికి వచ్చినట్లు గుర్తించారు. ఈ ఆహారంతో గ్లైసీమిక్ స్పందనలు కూడా బాగున్నట్లు తేలింది. వెయ్యి మందిపై దీర్ఘకాలంపాటు జరిగిన ఈ అధ్యయనాన్ని మధుమేహం మీద జరిగిన అతిపెద్ద క్రమబద్ధమైన సమీక్షగా ప్రకటించారు. మళ్లీ సిరిధాన్యాలను భారతీయుల దైనందిన ఆహారంలో భాగం చేయాలని ఈ అధ్యయనం సూచించింది. మొత్తం 11 రకాల సిరి ధాన్యాలను అధ్యయనం చేశారు. ఉడికించిన తర్వాత కూడా వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ పెరగడం లేదని గుర్తించారు. కొర్రలు, అండుకొర్రలు, సామలు, ఊదలు, అరికెలను సిరిధాన్యాలుగా పరిగణిస్తారు.

## ఈ జాగ్రత్తలు కీలకం!



మధుమేహులకు కొవిడ్ సోకే అవకాశాలు ఎక్కువ. కాబట్టి ఈ సమయంలో అప్రమత్తంగా ఉండడంతో పాటు, శరీరంలో చోటు చేసుకునే కొన్ని మార్పులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. అవేంటంటే...

రక్తంలో చక్కెర స్థాయి: రక్తంలో పెరిగే చక్కెర స్థాయిలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రభావితం చేయడం ద్వారా వ్యాధినిరోధకశక్తి సన్నగిల్లుతుంది. కొవిడ్ వైరస్ సోకినప్పుడు అది నేరుగా పిత్తాశయం మీద దాడి చేసి, మధుమేహాన్ని తీవ్రం చేస్తుంది. కాబట్టి చక్కెరను అదుపులో ఉంచుకోవాలి.

కొవిడ్ న్యుమోనియా: మధుమేహం నియంత్రణలో లేనివారు కొవిడ్ బారిన పడినప్పుడు, వారికి న్యుమోనియా సోకితే పరిస్థితి విషమించే అవకాశాలూ ఎక్కువే! అధిక రక్తపోటు, మధుమేహం వైరస్ ఊపిరితిత్తుల మీద దాడి చేసే మార్గాలను సులభం చేస్తాయి.

ఆక్సిజన్: కొవిడ్ సోకిన మధుమేహుల్లో ఆక్సిజన్ శాచురేషన్ తగ్గే అవకాశాలు ఎక్కువ. వ్యాధి నిరోధకశక్తిని మధుమేహం తగ్గించి, ఆక్సిజన్ తగ్గుదల లక్షణాలను తీవ్రతరం చేస్తుంది. ఫలితంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, ఛాతీ నొప్పి, ఊపిరితిత్తుల సమస్యలు వేధిస్తాయి

## మధుమేహుల భోజనం ఇలా...

రోజుకు మూడు పూటలా భోజనం మధుమేహులకు వర్తించదు. రక్తంలో చక్కెర మోతాదును అదుపులో ఉంచుకోవడమే ప్రధాన ప్రక్రియగా మధుమేహుల దైనందిన జీవితం సాగుతూ ఉంటుంది. వీరిలో చక్కెర స్థాయి హఠాత్తుగా పడిపోతే నాడీవ్యవస్థ ఒడిదొడుకులకు లోనై మూర్ఛపోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి వీరు రోజంతా చక్కెర స్థాయిలు స్థిరంగా కొనసాగడానికి తోడ్పడేలా ఆహార నియమాలు కొనసాగించాలి. ఇందుకోసం....

టైప్2 డయాబెటిస్: రోజు మొత్తంలో ఎక్కువసార్లు తక్కువ పిండిపదార్థాలు తీసుకోవడం ద్వారా చక్కెర స్థాయిని నిలకడగా ఉంచుకోవడం ఈ కోవకు చెందినవారు చేయవలసిన పని. ఒకేసారి భారీ భోజనం చేస్తే మందులు తీసుకుంటున్నా, చక్కెర విపరీతంగా పెరిగిపోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి పిండిపదార్థాలు, గ్లూకోజ్ పరిమాణాలు రోజంతా సమంగా అందేలా స్వల్ప పరిమాణాల్లో, స్వల్ప విరామాలతో ఆహారం తీసుకోవాలి.

### నడకతో గుండెకు రక్ష

గుండెపోటుకు గురైన వాళ్లు వారం మొత్తంలో మూడు నుంచి నాలుగు గంటల పాటు నడవగలిగితే డెత్ రిస్క్ అవకాశాలు 54 శాతం తగ్గుతాయని ఓ అధ్యయనంలో తేలింది. మెడికల్ జర్నల్ 'న్యూరాలజీ' అనే ఆన్‌లైన్ పత్రికలో ప్రచురితమైన ఆ అధ్యయనంలో గుండెపోటు బారిన పడినవాళ్లు వారం మొత్తంలో కనీసం మూడు నుంచి నాలుగు గంటల పాటు నడవడం లేదా వారం మొత్తంలో మూడు నుంచి నాలుగు గంటల పాటు సైకిల్ తొక్కడం లేదా అంతే సమానమైన ప్రభావంతో కూడిన వ్యాయామాలు చేయడం వల్ల వారి డెత్ రిస్క్ 54 శాతం తగ్గుతుందని చెప్పడం జరిగింది. మరీ ముఖ్యంగా ఇలాంటి శారీరక వ్యాయామంతో యువకులకు ఎక్కువగా లాభం చేకూరే వీలుందని కూడా ఈ అధ్యయనం ద్వారా తేలింది. 75 ఏళ్ల కంటే తక్కువ వయస్కులు ఆ మాత్రం వ్యాయామం చేయడం వల్ల వారిలో మరణించే అవకాశాలు 80 శాతం తగ్గుతాయి. గుండెపోటుకు గురైన వ్యక్తుల పరిపూర్ణ ఆరోగ్యానికి దోహదపడే జీవనశైలి రూపకల్పనలో భాగంగా జరిపిన అధ్యయనం ద్వారా ఈ ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. కాబట్టి గుండెపోటుకు గురైన వ్యక్తులు రోజుకు 30 నిమిషాల నడక లేదా సైక్లింగ్ లాంటి వ్యాయామాలను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి.




## మధుమేహులూ జాగ్రత్త

మధుమేహులకు కొవిడ్ సోకడం మూలంగా తలెత్తే రుగ్మతలు భిన్నంగా ఉంటాయి. సత్వరం, సమర్థమైన చికిత్స తీసుకోగలిగితే ఈ రుగ్తల నుంచి పూర్తిగా కోలుకునే వీలుంటుంది.

డయాబెటిక్ కీటోఅసిడోసిస్: అదుపు తప్పిన మధుమేహం ఉన్నవారికి కొవిడ్ సోకడం మూలంగా డయాబెటిక్ కీటోఅసిడోసిసకు గురవుతారు. వీరి రక్తంలో కీటోన్స్ అనే యాసిడ్లు విపరీతంగా పెరిగిపోతాయి. ఈ పరిస్థితి ప్రాణాంతకం.

మ్యూకోర్‌మైకోసిస్: అదుపుతప్పిన మధుమేహానికి కొవిడ్ జతైతే, మ్యూకోర్‌మైకోసిస్ తప్పదు. అత్య?ధిక చక్కెర స్థాయిలు, కొవిడ్ చికిత్సలో భాగంగా వాడిన స్టిరాయిడ్లు, కొవిడ్ ఇన్‌ఫెక్షన్... ఈ మూడూ తోడైనప్పుడు ఇమ్యూనిటీ స్థాయి తీవ్రంగా పడిపోయి, మ్యూకోర్‌మైకోసిస్ బారిన పడే అవకాశాలు పెరుగుతాయి.

న్యుమోనియా: కొవిడ్ 19 బారిన పడిన మధుమేహుల్లో చక్కెర స్థాయి నియంత్రణ తప్పితే, కొవిడ్ 19తో కూడిన న్యుమోనియా తలెత్తే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి.

కాబట్టి మధుమేహులు కొవిడ్ కాలంలో మరింత అప్రమత్తంగా నడుచుకుంటూ మధుమేహాన్ని మందులతో, ఆరోగ్యకరమైన జీవనశైలితో అదుపులో ఉంచుకోవాలి.



## బాలయ్య భార్య కాబట్టే బరువు పెరుగుతుందట !



హీరోయిన్ శృతి హాసన్ ప్రస్తుతం లావు పెరిగే పనిలో పడింది. ఎందుకు ఈ అదనపు లావు అంటే.. నటసింహం బాలయ్య గోపీచంద్ మలినేని కాంబినేషన్ లో రాబోతున్న ఫుల్ యాక్షన్ ఎంటర్టైనర్ లో శృతి హాసన్ హీరోయిన్ గా నటిస్తోంది. ఆమెను ఈ సినిమాలో హీరోయిన్ గా ఫైనల్ చేశారని ఇప్పటికే వార్తలు వచ్చాయి. ఇక ఈ సినిమాలో ఒక సాధారణ హౌస్ వైఫ్ పాత్రలో ఆమె నటిస్తోంది. భార్య పాత్ర కాబట్టి.. కాస్త బరువు పెరిగితే బాగుంటుందని శృతి హాసన్ బరువు పెరుగుతుంది. అయితే ఈ వార్తకు సంబంధించి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. నిజానికి మొదట ఈ సినిమాలో బాలయ్య సరసన వేరే హీరోయిన్స్ పేర్లు కూడా వినిపించాయి. కానీ మలినేని గోపీచంద్, శృతి హాసన్ ను హీరోయిన్ గా ఫిక్స్ చేశాడట. గోపీచంద్ మలినేని శృతి హాసన్ తో ఇప్పటికే రెండు సినిమాలు చేశాడు. అందుకే ఇప్పుడు బాలయ్య తో చేయబోయే సినిమాలో కూడా ఆమెనే హీరోయిన్ గా తీసుకున్నారట.

## ‘చంద్రముఖి’ సీక్వెల్లో అనుష్క?



చంద్రముఖి .. 2005 ఏప్రిల్ 14వ తేదీన విడుదలైన ఈ సినిమా తెలుగు .. తమిళ భాషల్లో సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. రజనీకాంత్ .. నయనతార .. ప్రభు .. జ్యోతిక ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాన్ని నమోదు చేసింది. విద్యాసాగర్ సంగీతం ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ‘రా రా .. ‘ అంటూ చంద్రముఖి పాడే పాట ఈ సినిమాకి ప్రాణంగా నిలిచింది. ఒక సినిమాను ప్రభావితం చేయగల అలాంటి పాట ఇంతవరకూ మళ్లీ రాలేదనే చెప్పాలి. ఆత్మలు .. ప్రతీకారాలు .. ఆవహించడాలు వంటి కథలు గతంలో చాలానే వచ్చాయి. కానీ హారర్ కు సైన్స్ ను జోడించి .. కామెడీని కలిపి అందించిన దర్శకుడు పి.వాసు ప్రతిభ కారణంగా ఈ సినిమా రజనీ కెరియర్లోనే చెప్పుకోదగిన సినిమాగా నిలిచింది. భయపెట్టడానికి భయంకరంగా మేకప్ చేయకుండా .. ఎక్కడ రక్తపాతం చూపించకుండా వాసు ఈ కథను నడిపించిన తీరుకు ప్రశంసలు దక్కాయి. అప్పటి నుంచి కూడా ఆయన ఈ సినిమాకి సీక్వెల్ చేయడానికి ప్రయత్నిస్తూ వస్తున్నాడు. కానీ రజనీ మళ్లీ ఈ కథను టచ్ చేయడానికి అంతగా ఆసక్తిని చూపడం లేదనే వార్తలు వచ్చాయి. అందువల్లనే నేమో హారర్ సినిమాల స్పెషలిస్ట్ గా మార్కులు కొట్టేసిన లారెన్స్ తో ఈ సినిమాను రూపొందించడానికి వాసు సిద్ధమవుతున్నాడని అంటున్నారు. ఇంతకుముందు ఈ ఇద్దరి కాంబినేషన్లో వచ్చిన ‘శివలింగ’ తెలుగు .. తమిళ ప్రేక్షకులను భయపెడుతూనే ఆదరణ పొందింది. అందువలన మరోసారి రంగంలోకి దిగుతున్నారు. స్క్రిప్ట్ తో .. నిర్మాతలతో వాసు సిద్ధంగా ఉన్నాడు. టైటిల్ రోల్ కోసం అనుష్క అయితే బాగుంటుందని భావించిన ఆయన ఆమెను సంప్రదిస్తున్నట్టుగా తెలుస్తోంది. చంద్రముఖి సీక్వెల్ కి అనుష్క తగిన నాయిక అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. పైగా తెలుగు .. తమిళ భాషల్లో ఆమెకు విపరీతమైన క్రేజ్ ఉంది .. అందుకు తగిన మార్కెట్ ఉంది. అందువలన ఆమె కోసం గట్టిగానే ట్రై చేస్తున్నారట. ‘నిశ్శబ్దం’ తరువాత అనుష్క మరో తెలుగు సినిమా ఒప్పుకోలేదు. ‘సింగం 3’ తరువాత తమిళంలో మరో సినిమా చేయలేదు. అభిమానులు మాత్రం ఆమె నుంచి మరో సినిమా ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆమెను ఒప్పిస్తే ఈ సినిమాకి ఒక్కసారిగా బజ్ పెరిగిపోతుందని భావిస్తున్నారట. మరి అనుష్క ఒప్పుకుంటుందో లేదో చూడాలి.

## కాబోయే భర్తకు సర్ ప్రైజ్ ఇచ్చిన నయన్



ఇండస్ట్రీలో చాలామంది హీరోయిన్లు ఉన్నా.. నయనతార దారి కాస్త భిన్నం. సాధారణంగా హీరోయిన్ల సినీరంగంలో పదేళ్లు అంటే ఎక్కువ. అందుకు భిన్నంగా ఏళ్లకు ఏళ్లు గడుస్తున్నా.. నయన్ డిమాండ్ తగ్గట్లేదు సరికదా.. అంతకంతకూ పెరగటమే తప్పించి.. తగ్గే ప్రసక్తే కనిపించదు. 36 ఏళ్ల ఈ ముద్దుగుమ్మ ఇప్పటికి అగ్రశ్రేణి హీరోయిన్ గా చెలామణీ అవుతున్నారు. ఆమె ఓకే అనాలే కానీ సినిమాలు తీసేందుకు రెడీగా ఉండే వారెందరో. రీల్ లైఫ్ లో సక్సెస్ కు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఆమె.. వ్యక్తిగత జీవితంలో మాత్రం అంత సక్సెస్ లేదనే చెప్పాలి. అన్నింటికి మించిన గతంలో ఆమె ప్రేమలు ఫెయిల్ కావటం తెలిసిందే. ఇలాంటివేళ.. ఆమె ‘నేను రౌడీనే’ చిత్ర షూటింగ్ లో విఘ్నేశ్ లో ఏర్పడిన పరిచయం కాస్తా ప్రేమగా మారటం.. అది కాస్తా ఎంగేజ్ మెంట్ వరకు వెళ్లటం తెలిసిందే. ఈ మధ్యనే వారి ఎంగేజ్ మెంట్ జరిగింది. ఇదిలా ఉంటే.. శనివారం విఘ్నేశ్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా తానెంతో బిజీ షెడ్యూల్ లో ఉన్నప్పటికీ.. కాబోయే భర్త మీద తనకున్న కొండంత ప్రేమను ప్రదర్శించి సర్ ప్రైజ్ చేసింది నయనతార. విఘ్నేశ్ స్నేహితుల్ని అతని బర్త్ డే పార్టీకి పిలిచి.. గ్రాండ్ గా నిర్వహించింది. దీంతో.. విఘ్నేశ్ ఫిదా అయ్యాడు. నయన్.. తన జీవితంలో భాగమైనందుకు.. వరుస షూటింగ్స్ ఇతర పనులతో ఫుల్ బిజీగా ఉన్నప్పటికి తన కోసం ఇంత అందమైన సర్ ప్రైజ్ ఇచ్చినందుకు థ్యాంక్స్ తంగమై’ అంటూ పొగిడేశారు. తన బర్త్ డే వేళ నయన్ ప్లాన్ చేసిన పార్టీకి సంబంధించిన ఫోటోల్ని షేర్ చేశాడు. విఘ్నేశ్ చెప్పినట్లే.. నయన్ చాలా భారీగా పార్టీని ప్లాన్ చేసిన వైనం ఫోటోల్ని చూసినంతనే ఇట్టే అర్థం కాక మానదు.

## రెమ్యునరేషన్లో బుట్టబొమ్మ తగ్గేదేలే..



కొంత మందికి వద్దు బాబోయ్ అన్నా సరే కాలం అలాగే కలిసి వచ్చేస్తుంటుంది. అదే ఇప్పుడు బుట్టబొమ్మ పూజా హెగ్డే విషయంలో జరుగుతోంది. అతి తక్కువ టైమ్ లోనే టాలీవుడ్ లో క్రేజీ స్టార్ హీరోయిన్ గా మంచి గుర్తింపుని సొంతం చేసుకుంది పూజా హెగ్డే. చేసింది తక్కువ సినిమాలే అయినా క్రేజీ స్టార్ ల సరసన నటించే అవకాశాన్ని సొంతం చేసుకుంది. తమిళ సినిమాతో కథానాయికగా కెరీర్ ప్రారంభించిన పూజా హెగ్డే అంచలంచెలుగా తన ప్రాభవాన్ని చాటుకుంటూ వస్తోంది. తమిళ ..తెలుగు ..హిందీ భాషల్లో వరుస చిత్రాలు చేస్తూ మిగతా హీరోయిన్ లకి షాకిస్తోంది. తెలుగులో ప్రభాస్ తో రాధేశ్యామ్ రామ్ చరణ్ కు జోడీగా ఆచార్యలో నటిస్తున్న పూజా తమిళ స్టార్ హీరో ఇళయదళపతి విజయ్తో బీస్ట్‌లో తొలిసారి జతకడుతోంది. సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ మూవీకి పూజా హెగ్డే అత్యంత భారీ స్థాయిలో పారితోషికాన్ని డిమాండ్ చేయడమే కాకుండా సొంతం చేసుకున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో పారితోషికం పరంగా తమిళంలో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలుగుతున్న నయనతారని బీట్ చేసిందని చెబుతున్నారు. బీస్ట్ కోసం పూజా హెగ్డే 5 కోట్లు పారితోషికం తీసుకుంటోందట. నయనతార ఒక సినిమాకు 4 కోట్లు వసూలు చేస్తుంటే పూజ బీస్ట్ కోసం 5 కోట్లు వసూలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటి వరకు నయనతార తరువాత అత్యంత భారీ స్థాయిలో పారితోషికం అందుకుంటున్న హీరోయిన్ గా కీర్తి సురేష్ నిలిచింది. ఆ తరువాత స్థానాన్నిరౌడీ హీరోయిన్ రష్మిక మందన్న దక్కించుకుంది. తాజా పరిణామాల నేపథ్యంలో నయనతార రెండవ స్థానానికి పడిపోగా.. కీర్తి సురేష్ రష్మిక మందన్న మూడు నాలుగు స్థానాలకు పడిపోయారు.

## ‘భీమ్లా నాయక్’ నుంచి తప్పుకున్న టాలెంటెడ్ హీరోయిన్..?



టాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితమే. తమిళ్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ.. ఇటీవల ‘టక్ జగదీశ్’ చిత్రంలో కనబరిచిన అభినయానికి ఆడియన్స్ అందరూ ఫిదా అయ్యారు. ‘రాంబంటు’ సినిమాలో చైల్డ్ ఆర్టిస్టుగా నటించిన ఐశ్వర్య.. ‘కౌసల్య కృష్ణమూర్తి’ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఈమె అలనాటి నటుడు రాజేష్ కుమార్తె.. హాస్యనటి శ్రీలక్ష్మి మేనకోడలు. కెరీర్ ప్రారంభం నుంచీ గ్లామర్ షో కు దూరంగా నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రల్లో మాత్రమే నటిస్తూ వస్తోంది. తెలుగులో ‘వరల్డ్ ఫేమస్ లవర్’ ‘మిస్ మ్యాచ్’ వంటి చిత్రాల్లో నటించింది. ఈ క్రమంలో ‘భీమ్లా నాయక్’ చిత్రంలో నటించాల్సి ఉండగా.. ఐశ్వర్య ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు లేటెస్టుగా టాక్ వినిపిస్తోంది. పవన్ కళ్యాణ్ – రానా దగ్గుబాటి కాంబినేషన్ లో రూపొందుతున్న తాజా చిత్రం “భీమ్లా నాయక్”. ఇందులో పవన్ కు జోడీగా నిత్యా మీనన్.. రానా భార్య పాత్రలో ఐశ్వర్య రాజేష్ ను తీసుకున్నారు. ఈ విషయాన్ని నిర్మాత మీడియా ముఖంగా వెల్లడించారు. అయితే డేట్స్ సమస్య వల్ల ఈ ప్రాజెక్ట్ నుంచి ఆమె తప్పుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో ఈ చిత్రంలో తన పాత్ర నిడివి తక్కువగా ఉండటం.. పెద్దగా ప్రాధాన్యత కూడా లేకపోవడంతో ఐశ్వర్య ఈ నిర్ణయం తీసుకున్నట్లు టాక్ నడుస్తోంది. కారణం ఏదైనా సాగర్ కె చంద్ర దర్శకత్వంలో తెరకెక్కుతున్న ‘అయ్యప్పనుమ్ కోశీయుమ్’ రీమేక్ నుంచి టాలెంటెడ్ బ్యూటీ తప్పుకుందనే వార్తలు మాత్రం గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఐశ్వర్య స్థానంలో మలయాళ నటి సంయుక్తా మీనన్ ను తీసుకోవాలని మేకర్స్ నిర్ణయించుకున్నారని సమాచారం. ఇకపోతే తమిళంలో వరుస అవకాశాలు దక్కించుకుంటూ స్టార్ స్టేటస్ అందుకున్న ఐశ్వర్య రాజేష్.. ఇటీవల కాలంలో తెలుగులో రాణించడానికి ట్రై చేస్తోంది. ఈ క్రమంలోనే ‘టక్ జగదీష్’ లో గుర్తుండిపోయే పాత్ర పోషించింది. సాయి ధరమ్ తేజ్ సరసన ఈ బ్యూటీ నటించిన ‘రిపబ్లిక్’ సినిమా అక్టోబర్ 1న రిలీజ్ అవుతోంది. అలానే ఈమె ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న మలయాళ రీమేక్ ‘ది గ్రేట్ ఇండియన్ కిచెన్’ సినిమా షూటింగ్ దశలో ఉంది. వీటితో పాటుగా మరో మూడు తమిళ చిత్రాల్లో ఐశ్వర్య రాజేష్ హీరోయిన్ గా నటిస్తోంది.

# ఉపేంద్ర హీరోగా వర్మ సినిమా?



సాధారణంగా ఒక సినిమా ఎనౌన్స్ చేయడానికి ముందు చాలా కసరత్తు జరుగుతుంది. చర్చల పేరుతో తర్జనభర్జనలు జరుగుతాయి. అన్ని వైపులా నుంచి అంతా సవ్యంగా ఉందనే నమ్మకం కుదిరినప్పుడే అధికారిక ప్రకటన వస్తుంటుంది. కానీ అలాంటివేం లేకుండా .. పెద్దగా టెన్షన్స్ పెట్టుకోకుండా తన తదుపరి ప్రాజెక్టులను గురించి చాలా సింపుల్ గా ప్రకటించే దర్శకుడిగా ఒక్క రామ్ గోపాల్ వర్మనే కనిపిస్తారు. ఎలాంటి హడావిడి లేకుండా ఏ సమయంలో నైనా .. ఏ సందర్భంలోనైనా తన నెక్స్ట్ మూవీ గురించి ఎనౌన్స్ చేసేయడం ఆయన ప్రత్యేకత. అలాంటి వర్మ తాజాగా కన్నడ సీనియర్ స్టార్ హీరో ఉపేంద్రతో ఒక సినిమా చేయనున్నట్టుగా చెప్పారు. నిన్న ఉపేంద్ర పుట్టినరోజు. ఈ సందర్భంలోనే ఆయనతో తాను ఒక యాక్షన్ సినిమా చేయనున్నట్టు వర్మ ట్విట్టర్ వేదికగా చెప్పారు. అయితే అందుకు ఉపేంద్ర వైపు నుంచి ఎలాంటి రెస్పాన్స్ రాలేదు. ముందుగానే తమ మధ్య మాటలు నడిచినట్టుగా ఆయన స్పందించనూ లేదు. దాంతో వర్మ సరదాగా ఒక మాట వేశాడేమో .. అందులో నిజం లేదోమో అనే సందేహాలు సహజంగానే తలెత్తుతున్నాయి. ఎందుకంటే వర్మ ఏదో ఒక సినిమాను గురించి ప్రకటించడం .. ఆ తరువాత ఆ ప్రాజక్టు గురించిన ఊసెత్తక పోవడం ఆయనకి అలవాటే. ఆయన నుంచి పోస్టర్ల వరకూ వచ్చి పత్తా లేకుండా పోయిన ప్రాజెక్టులు చాలానే ఉన్నాయి. అందువలన ఉపేంద్రతో సినిమా నిజంగానే ఉంటుందా? అనే డౌట్ ఫిల్మ్ సర్కిల్స్ లో వినిపిస్తోంది. ఇటీవల ‘డియర్ మేఘ’ సినిమా ఫంక్షన్ లో ఆ సినిమా హీరో ఆదిత్ అరుణ్ తో తాను ఓ సినిమా చేయనున్నట్టు అక్కడికక్కడే వర్మ మైకులో చెప్పేశారు. అప్పటి వరకూ తనకి కూడా ఆ విషయం తెలియదని ఆదిత్ అరుణ్ చెప్పడం కొస మెరుపు.

## శిల్పాశెట్టి భర్త రాజ్ కుంద్రా చుట్టు బిగిస్తున్న ఉచ్చు



అశ్లీల వీడియోల కేసులో హీరోయిన్ శిల్పాశెట్టి భర్త రాజ్ కుంద్రా అరెస్ట్ వ్యవహారం బాలీవుడ్ ను షేక్ చేసింది. అనేకమంది నటీనటులు మోడల్స్ రాజ్ కుంద్రాతో తమకు ఎదురైన అనుభవాలను బహిరంగంగా చెబుతుండడంతో ఆయన చిక్కుల్లో పడ్డాడు. ఈ వ్యవహారంలో చాలా మంది పేర్లు బయటకు వస్తుండడంతో ఎప్పుడు ఎవరి మెడకు ఇది చుట్టుకుంటుందోనని టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇప్పటికే ముంబై పోలీసులు రాజ్ కుంద్రాను తమ కస్టడీలోకి తీసుకన్న విషయం తెలిసిందే. తాజాగా శిల్పాశెట్టి ఈ కేసుకు సంబంధించి పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ‘తాను కెరీర్ లో బిజీగా ఉన్న కారణంగా తన భర్త ఏం చేస్తున్నారు అనే విషయాలు తనకు తెలిసేవి కాదని’ పేర్కొన్నారు. ఆయన లావాదేవీలకు సంబంధించిన విషయాలు కూడా తనకు తెలియవు అంటూ పేర్కొన్నారు. దీంతో ఈ కేసు మరో మలుపు తిరిగినట్టు అయ్యింది. ఈ క్రమంలోనే బాలీవుడ్ హాట్ బ్యూటీ షెర్లిన్ చోప్రా చేసిన వ్యాఖ్యలు మరిత సంచలనానికి దారితీశాయి. తమ యాప్ లో అశ్లీల చిత్రాల్లో నటించాలంటూ రాజ్ కుంద్రా అతడి క్రియేటివ్ డైరెక్టర్ తనను వేధించేవాళ్లు అంటూ ఆమె పేర్కొన్నారు. ఇక భర్త వ్యాపారాలు వ్యవహారాల గురించి శిల్పాశెట్టి తెలియదనడం ఎంతవరకూ నిజమో మీరు మిమ్మల్ని ప్రశ్నించుకోండి అంటూ షెర్లిన్ చోప్రా తాజాగా ఒక వీడియోను విడుదల చేసింది. షెర్లిన్ చేసిన తాజా వ్యాఖ్యలతో రాజ్ కుంద్రా కేసు మరింత జఠిలం అవుతోంది. మరి ఈ కేసుపై ముంబై పోలీసులు రాజ్ కుంద్రాకు కఠిన శిక్ష విధించాలనే నిర్ణయం తీసుకుంటే రాజ్ కుంద్రా భవిష్యత్ మరింత అంధకారమవుతుంది.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com